నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

సోమవారం 07 ఆగస్టు 2023 | 1



ప్రజాసేవా తత్పరుడు 'షేక్ దావూద్ సార్'

జేఐహెచ్ రాష్ట్ర బాధ్యులు సాదిక్ అహ్మద్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజాసేవ తత్పరుడు, విద్యా రంగంలో విశేష కృషి చేసి ఆంగ్ల బోధన లో అగ్రగామిగా నిలిచిన విద్యావేత్త షేక్ దావూద్ సార్ సేవలు చిరస్మ రణీయమని జేఐహెచ్ రాష్ట్ర బాధ్యులు సాదిక్ అహ్మద్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్‌లో షేక్ దావూద్ సార్ సంస్మరణ సభ బాలాజీ గార్డెన్స్ లో ఇక్బాల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సాదిక్ అహ్మద్ మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యానంతరం తొలితరం ఉపాధ్యాయుడిగా సేవలు అందించి, విద్యార్థుల అభ్యున్నతికి పరితపించాడని అన్నారు. ప్రతి నిత్యం విద్యార్థులకు అందుబాటులో ఉంటూ ఎంతోమందిని ఐఏఎస్ ఐపీఎస్‌లుగా, విద్యావేత్తలుగా తీర్చిదిద్దాడని అన్నారు. పదవీ విరమణ పొందిన తర్వాత కూడా వచ్చే పెన్షన్ డబ్బులతో పేద విద్యార్థులు, వితంతువులకు సేవలు అం దించారని అన్నారు. దావూద్ సార్ కుటుంబ సభ్యులు కూడా సేవలో అదే బాటలో పయనిస్తున్నారని అన్నారు. దావూద్ సార్ నాలుగవ కుమారుడు అబ్దుల్ రెహమాన్ ఆయన జీవిత చరిత్రను వివరించడం జరిగింది. అదే విధంగా వారి అల్లుడైన రిటైర్డ్ హెడ్‌మాస్టర్, సీపీఎం సీనియర్ నాయకులు సయ్యద్ జియాహుద్దీన్ వారితో వున్న సంబంధాన్ని పంచుకోవడం జరిగింది. ఈ సంస్మరణ సభలో ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్సీ రవీందర్రావు అసెంబ్లీ, ఇతర కార్యక్రమాల మూలంగా రాలేకపోయినందుకు సంతాప సందేశాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే శ్రీరామ భద్రయ్య, మున్సిపల్ ఛైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, నవతెలంగాణ ఖమ్మం రీజినల్ మేనేజర్ షేక్ జావీద్, మాజీ శాసన సభ్యులు బండి పుల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, మార్నేని రఘు, గద్దె రవి, కర్పూరపు గోపి, అంబాల శివకుమార్, మాజీ సర్పంచ్ సుధా అర్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ పాల్వాయి రాంమోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ పర్వీద్, ప్రముఖ వైద్యులు నెహ్రూనాయక్, టీఆర్ఎస్ ఫోర్‌లీడర్ సామినేని వెంకన్న, టిపిడిఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాం, యూటీఎఫ్ అధ్యక్షులు మురళీకృష్ణ, వెంకటరెడ్డి, కె వెంకటనర్సింహరెడ్డి, ఇక్బాల్, వారి కుటుంబ ఆప్తులు డాక్టర్ నెహ్రూ, మైనార్టీ సంఘం, ముస్లిం సంఘాల నాయకులు కుటుంబ సభ్యులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూపాలపల్లి ఎస్సైగా

జి సంధ్యారాణి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భూపాలపల్లి పోలీస్ స్టేషన్ ఎస్సై-2గా గుండేటి సంధ్యారాణి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు ఎస్ఐ-2గా విధులు నిర్వహించిన ప్రశాంత్ ములుగు జిల్లాకు బదిలీ కావడంతో ఆ స్థానంలో సంధ్యారాణి రామ గుండం పోలీస్ కమిషనరేట్ నుండి భూపాలపల్లి పీఎస్‌కు బదిలీపై వచ్చారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై-2 సంధ్యారాణి ఆదివారం పోలీస్ ఉన్నతాధికారులను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందించారు. నూతన ఎస్సై సంధ్యారాణి ఇంతకుముందు మంచిర్యాల మహిళా పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వర్తించారు.

ప్రజా యుద్ధ నౌక గద్దర్ కుటుంబ సభ్యులకు

ఎమ్మెల్యే దనసరి సీతక్క పరామర్శ

నవతెలంగాణ - ములుగు



హైదరాబాద్ అపోలో ఆసుపత్రి యందు అనారోగ్యంతో చికిత్స పొందుతూ అకస్మాత్తుగా మరణించిన ప్రజా గాయకుడు గద్దర్ కుటుంబాన్ని ఏఐసీసీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే దనసరి సీతక్క ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ గద్దర్ తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రముఖ పాత్ర పోషించి, తన గళంతో అన్యాయాన్ని ప్రశ్నించి, పీడిత తాడిత ప్రజలకు అండగా నిలిచిన ప్రజా గాయకుడు గద్దర్ అని అన్నారు. వారి మతి తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. వారి మతి పట్ల విచారం వ్యక్తం చేశారు. వారి పవిత్ర ఆత్మకు శాంతిని చేకూర్చాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని అన్నారు.

ప్రత్యేక నిధులు కేటాయించాలి : జీఎంపీఎస్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ అంగడికి ప్రత్యేక నిధులు కేటాయించి, కనీస సౌకర్యాలు కల్పించాలని తెలంగాణ గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పయ్యావుల మల్లయ్య, బొల్లం అశోక్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగళ్ల సర్వే చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఆదివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో గొర్రెల అంగడిని (సంత) గొర్రెలు మేకల పెంపకందార్ల సంఘం సంఘం నాయకులు సందర్శించి, సంతకు వచ్చిన మూగజీవాల అమ్మకం, కొనుగోలుదారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ అంగడిలోని గొర్రెల కాపరులు, వ్యాపారులకు తాగునీరు, మూత్రశాలలు,మరుగుదొడ్లు, విశ్రాంతి కోసం రేకుల షెడ్లు, మూగజీవాలకు నీటితొట్లు, వాహనాల పార్కింగ్‌కు స్థలం ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలో అంగళ్లను రాష్ట్ర ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ నిర్లక్ష్యం చేయడం వల్ల ఆదరణ కరువై అనేక అంగళ్లు మూతపడు న్నాయని అన్నారు. ఈ అంగడికి జిల్లా అంతటినుండి మూగజీవాల అమ్మ కాలు, కొనుగోలు చేయడం కోసం వస్తున్నారని అన్నారు. అంగడిని రోడ్డుపైనే నిర్వహిస్తున్నారని, ప్రత్యేక స్థలం కేటాయించక పోవడం దారుణమన్నారు. అంగడి ద్వారా స్థానిక గ్రామ మున్సిపాలిటీకి ఏటా సుమారు రూ.50 లక్షల ఆదాయం వస్తున్నదని తెలిపారు. అంగడి అభివృద్ధికి నిధులు కేటాయించి సౌకర్యాలు కల్పించేందుకు పాలకవర్గం ముందుకు రాకపోవడం విచారకరం అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంగళ్ల అభివద్ధికి నిధులు కేటాయించి సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వానికి నివేదిక అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మహబూబాబాద్ టౌన్ కార్యదర్శి గంద్రకోటి కుమార్, రాకేష్, వాసం దుర్గారావు, రఘు, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.



సామాన్యుడి కంచంలోకి కారమే దిక్కు!

కూరగాయల ధరలు ఇలా....

టమాట	కిలో రూ.160
పచ్చిమిర్చి	కిలో రూ.120
వంకాయ	కిలో రూ.80
బెండకాయ	కిలో రూ.80
దొండకాయకిలో	రూ.60
సొరకాయ	కిలో రూ.30
నాటు దోసకాయ	కిలో రూ.60
చిక్కుడు	కిలో రూ.80
గోరు చిక్కుడు	కిలో రూ.60
అలసంద	కిలో రూ.80
క్యాబేజీ	కిలో రూ.60
క్యారెట	కిలో రూ.60
కాళీ ఫ్లవర్	కిలో 60
కాకరకాయ	కిలో రూ.80
బోడకాకర	కిలో రూ.350





కూరగాయల ధరలు నింగినంటుతున్నాయి. గత నెల చివరి వారం రోజులపాటు భారీ వర్షాల కంటే ముందుతో పోలిస్తే ధరలు బాగా పెరిగాయి. దీంతో సామాన్యులు మొదలు మధ్య తరగతి వరకు ప్రస్తుత ధరలు భారంగా మారాయి. ఫలితంగా కంచాల్లో కారమే దిక్కవుతోంది. అన్ని కూరల్లో వాడే టమాట, పచ్చిమిర్చి ధరలు భగ్గుమంటుండగా మిగతావి కూడా కేజీ రూ.80 పైనే పలుకుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు ముందే ధరలు ఎక్కువగా ఉన్నాయనుకుంటే వరదల తరువాత మరింత భారంగా మారడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

నవతెలంగాణ-మల్హర్‌రావు/మహాదేవపూర్

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. దీంతో ఉత్పత్తి గణనీయంగా పడిపోయింది. ప్రస్తుతం పంట సాగు ఉత్పత్తి సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వానలు పడటంతో తోటలపై ప్రభావం చూపింది.జూలై చివరివారంలో పదిరోజుల పాటు ఎడతెరిపి లేకుండా వర్షాలు కురవడంతో కూరగాయల తోటలు అధిక తేమ కారణంగా దెబ్బతినగా మరికొన్ని తోటలు తెగుళ్ల బారిన పడ్డాయి. స్థానికంగా కూరగాయల ఉత్పత్తి పడి పోవడంతో వ్యాపారులు దూర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుని విక్రయాలు చేపడుతున్నారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, మన రాష్ట్రంలోని ఇతర జిల్లాల నుంచి కూరగాయలు దిగుమతి చేసుకుంటున్నారు. దీంతో కూరగాయల ధరలు మండుతున్నాయి.

ప్రస్తుతం కూరగాయల ధరలు సామాన్య మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో లేకుండా పోయాయి. ఏ కూరగాయలను కొందామన్నా కిలో దాదాపు రూ.80 అంతకు పైగానే పలుకుతున్నాయి. పచ్చడితో కూర చేసుకొని తిందామన్న పచ్చిమిర్చి ధర సైతం ఘాటెక్కింది. సామాన్యులు పచ్చిమిర్చి కొనలేని దశకు చేరుకొంది.కిలో పచ్చిమిర్చి ధర రూ.120, టమాట కిలో ధర రూ.160 పలుకుతోంది. పెరుతున్న కూరగాయాల ధరలు వంటింటి బడ్జెట్‌ను మారుస్తుండడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ధరలు పెరుగుతున్న వేగంగా తమ సంపాదన లేకపోవడంతో అర్ధకాలితో కొంతమంది ఉంటుంటే మరి కొంతమంది ఒక పూట భోజనంతోనే జీవితాలను భారంగా నెట్టుకొస్తున్నారు. మొన్నటి వరకు నిత్యావసర సరుకుల ధరలే అనుకుంటే ఇప్పుడు కాయగూరల ధరలు ఆకాశాన్నంటు తున్నాయి. ఒక్క ఉల్లి, బంగాళదుంప మినహా అన్ని రకాల కూరగాయల ధరలు చుక్కలనంటు తున్నాయి. మార్చి, మే నెలల్లో కురిసిన అకాల వర్షాలతో పెట్టిన టమోట పంట దిగుబడి తగ్గి దిగుమతులు లేకుండాపోయింది. ఎక్కడా టమోట దొరక్కపోవడంతో మార్కెట్‌లో దీనికి డిమాండ్ పెరిగింది. దీంతో మొన్నటి వరకు కిలో రూ.15 వరకు టమోట ధర ఉండేది. ఇప్పుడు అమాంతంగా పెరిగి వంద రూపాయలు దాటి రెండువందలకు చేరువైంది. హెూల్‌సేల్ మార్కెట్‌లోనే కిలో టమోట ధర రూ.200 దాటి ఉంటోంది. రిటైల్‌కు వచ్చే సరికి కిలో రూ.250 వరకు ఉంటోందని వ్యాపారస్తులు అంటున్నారు.

ఏం కొనగలం.. ఏం తినగలం

: బత్తిని కిష్టస్వామి, సామాన్యుడు



కాయగూరల ధరలు అన్ని కిలో వంద రూపాయలకు దగ్గరగా ఉన్నాయి. కనీసం పచ్చడి చేసుకుని తినాఖన్నా టమోట, మిర్చి అవసరం అవుతాయి. అవికూడా వంద రూపాయల చేరువయ్యాయి. ఇక చికెన్ ధరలు కూడా ఈ కాలంలో రూ.300కు చేరవ అవుతోంది. ఇలాగుంటే సామాన్యులు ఏమి కొని తినగలం.

ధరలను నియంత్రించాలి

: వెంకటస్వామి, సామాన్యుడు



ఇప్పటికే నిత్యావసర ధరలు పెరిగాయి. దీనికితోడు కాయగూరల ధరలు పెరిగాయి. దీంతో వినియోగదారుల జేబులకు చిల్లులే మిగులుతున్నాయి. ధరల నియంత్రణపై ప్రభుత్వం దృష్టి సారించాలి.

కాజీపేటపై కేంద్రం చిన్న చూపు..

వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్
కాజీపేట రైల్వే జంక్షన్ పునరాభివృద్ధి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-కాజీపేట

ఉత్తర దక్షిణ భారతాలకు వారధిగా, వంద సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన కాజీపేట రైల్వే జంక్షన్ పై కేంద్ర ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అమృత్ భారత్ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్లకు ఆధునిక హంగులు తీర్చిదిద్దడానికి మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేసేందుకు దేశవ్యాప్తంగా 508 రైల్వే స్టేషన్‌లో పునరాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. తెలంగాణ రాష్ట్రంలో 21 రైల్వే స్టేషన్లో ఎంపిక కాగా అందులో కాజీపేట రైల్వే జంక్షన్ ఒకటి. జంక్షన్ అభివృద్ధి పనులను ఆదివారం వర్చువల్‌గా దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించారు. కాజీపేట రైల్వే జంక్షన్‌లో రైల్వే అధికారి కృష్ణసాయి ప్రసాద్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పసునూరి దయాకర్ మాట్లాడుతూ 118 సంవత్సరాలు చరిత్ర కలిగిన కాజీపేట రైల్వే జంక్షన్ పునరాభివృద్ధి చెందడంతో ప్రజలకు ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందనున్నట్టు తెలిపారు. అతిపెద్ద జంక్షన్‌గా పేరొం దిన కాజీపేట అధిక ఆదాయం వచ్చే స్టేషన్ అని, కాజీపేట రైల్వే పరంగా వెనుకబడిపోవడం బాధాకర మన్నారు.





కాజీపేట జంక్షన్ రైల్వే డివిజన్‌గా ఏర్పాటు చేయాలని, ప్రజల అవసరాల నిమిత్తం మరిన్ని రైళ్లను కేటాయించాలన్నారు. తెలంగాణ విభజన చట్టంలో పొందపరచిన కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీని అమలు చేయాలన్నారు. అనంతరం బీజేపీ నాయకులు రావు పద్మ, మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాజీపేట రైల్వే జంక్షన్ లో మౌలిక సదుపాయాలు పెంచి అభివృద్ధి చేయబోతున్నదని అన్నారు. దాదాపు 25వేల మంది ప్రయాణికులు కాజీపేట మీదుగా ప్రయాణాలు సాగిస్తూ, సంవత్సరానికి 45 కోట్ల ఆదాయం వస్తుందన్నారు. దేశంలో రైల్వే వ్యవస్థ అతివేగంగా అభివద్ధి చెందడంతో ప్రపంచ దేశాలు భారతదేశం వైపు చూస్తున్నాయన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ దృష్టి వరంగల్ నగర అభివద్ధిపై ఉందన్నారు. ప్రపంచ దేశాలు పెట్టుబడులు పెట్టడానికి దేశానికి వస్తున్నారని, అమృత భారత్ పథకంలో ఎంపికైన రైల్వేస్టేషన్లో అభివృద్ధిని 18 నెలలోనే పూర్తి చేయనున్నట్టు తెలిపారు. సామాన్య మానవునికి అత్యధిక సౌకర్యాలతో రైలు ప్రయాణాలు చేయడానికి వందే భారత రైలు ప్రారంభించినట్టు తెలిపారు. అతి తక్కువ ఖర్చులతో సామాన్య మానవుడు సైతం విమానాలలో ప్రయాణించడం కొరకు విమానాశ్రయాల నిర్మాణాలు కూడా చేపడుతున్నట్టు తెలిపారు. త్వరలో వరంగల్ మామునూరు విమానాశ్రయ నిర్మాణంకు కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నట్టు తెలిపారు. ఇందుకు అవసరమైన భూమిని రాష్ట్ర ప్రభుత్వం అందించాలని గతంలో కోరినట్టు తెలిపారు. అంతకుముందు విద్యార్థులకు వ్యాస రచన, చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ముఖ్య అతి థులుగా బీజేపీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు రావు పద్మ, మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు, కొండేటి శ్రీధర్, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రిటైర్డ్ డీజీపీ, బీజేపీ నాయకులు కృష్ణ ప్రసాద్ హాజరు కాగా తెలంగాణ రైల్వే జేఏసీ కన్వీనర్ దేవులపల్లి రాఘవేందర్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.

మతతత్వానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ - ఐనవోలు

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చుక్కయ్య, ఉప్పలయ్య పిలుపునిచ్చారు. పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షణా తరగతులు ఆదివారం రెండో రోజు వెంకటాపురంలో జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తరువాత కుల, మతాల మధ్య అల్లర్లు సృష్టిస్తూ మతోన్మాదాన్ని రెచ్చగొడుతూ లౌకిక తత్వానికి ముచ్చు తెస్తున్నారని విమర్శించారు. ప్రజలను ఐక్యం చేసి మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టేందుకు పోరా డాలని పిలుపునిచ్చారు. యువతకు ఉద్యోగాల కల్పన లేక అనేక ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టనట్టు వ్యవరిస్తోందని మండి పడ్డారు. దళితులకు మూడు ఎకరాల భూమి, ఇండ్లు లేని పేదలకు ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేదంటే పేదలను సమీకరించి ఆందోళన చేస్తామని హెచ్చరించారు.





గద్దర్ మరణం ప్రజా ఉద్యమాలకు తీరనిలోటు

ప్రజా గాయకుడు గద్దర్ అనేక సంవత్సరాలుగా పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి అని, తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలు నడిపించిన గద్దర్ మరణించడం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు అని సీపీఐ(ఎం) నేతలు అన్నారు. గద్దర్‌కు పార్టీ మండల కమిటీలోతో కలిసి మండల కార్యదర్శి కాడబోయిన లింగయ్య సంతాపం ప్రకటించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కె నారాయణ రెడ్డి, గుండెకారి మహేందర్, దర్శనాల సంపత్, నాయకులు దీకొండ ఉప్పలయ్య, కొంకటి శంకర్‌రెడ్డి, కె కవిత, జక్కుల నర్సయ్య, బొమ్మ కంటి యాకయ్య, మాదాసి సలీం, రాజు, మరపెళ్లి శరణ్య, రాధిక, దీకొండ నరేష్, పోచమ్మ, సజన గుండెకారి. బాబురావు, గుండెకారి చిన్న మహేందర్, కుమారస్వామి, మాదాసి అపర్ణ, సుష్మ, పుష్ప, సోనీ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు పరిహారం అందించడంలో ప్రభుత్వం విఫలం

కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో వరద బాధితులకు పరిహారం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఆదివారం భూపాలపల్లి మండలంలోని మొరంచపల్లి గ్రామంలో జాతీయ రహదారిపై గ్రామస్తులతో కలిసి ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గంలోని మోరంచపల్లితోపాటు వరద ముంపుతో సర్వం కోల్పోయిన వెంకటేశ్వర్లపల్లి, కుందనపల్లి, సుబ్బక్కపల్లి, పెద్దంపల్లి, కురుమపల్లి, వెంచరామి, అంకుషాపూర్,



చైన్ పాక, రామ కష్టాపూర్ (వీ) తదితర గ్రామాల ప్రజలకు తక్షణ సాయం కింద రూ.1 లక్ష ఇవ్వాలని డిమాండ్ చేశారు మోరంచపల్లిలో చాలా గేదెలు, ఎడ్లు మత్యు వాత పడ్డాయన్నారు. ఆయా రైతులకు గేదె కు గేదె, ఎద్దుకి ఎద్దు ఇవ్వాలన్నారు. ఆదివారం అసెంబ్లీ చివరి రోజు కావున, స్థానిక ఎమ్మెల్యే మోరంచపల్లి ఘటనపై సభలో మాట్లాడాలని, సీఎం పై ఒత్తిడి తెచ్చి అసెంబ్లీలో ప్రకటన వచ్చేలా చేయాలన్నారు. మోరంచవాగు పక్కనే ఇందిరాసాగర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు సంబంధించిన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు వెంటనే రిపేరు చేయాలన్నారు. ఇసుక మేటలు పెట్టని కొంత భూమి లో రైతుల వారి తిండి కొరకైనా పంటలు వేసుకునేలా, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు వెంటనే రిపేరు చేయాలని డిమాండ్ చేశారు. వరద ఉధతి తో రైతుల పొలాలల్లో భారీగా ఇసుక మేటలు పెట్టాయన్నారు. వాటిని జిల్లా యంత్రాగం నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం ఇవ్వాలన్నారు. మోరంచపల్లిలో మొత్తం చనిపోయిన 5 గురి కుటుంబాలకు రూ.25 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇళ్లు దెబ్బతిన్న వారికి వెంటనే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని, మోరంచపల్లి గ్రామ బాధితుల కు న్యాయం జరిగేంత వరకు అనునిత్యం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తూనే ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దాట్ల శ్రీనివాస్, అశోక్, శ్రీనివాస్ రంజిత్ రాజేందర్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆశాలకు కనీస వేతనం
రూ.26వేలు ఇవ్వాలి : సీఐటీయూ

నవతెలంగాణ - ములుగు

ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలని ఈ లోపు ఫిక్స్‌డ్ వేతనం రూ.10000 ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రత్నం రాజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఎం శ్రావ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశ వర్కర్ల పిఆర్‌సి ప్రకారం వేతనాలు పెంచుతున్నామని చెప్పి ఆచరణలో మళ్ళీ పారితోషికాలే ఇస్తూ మోసగించిందని అన్నారు. ఆశాలు చేస్తున్న పనుల్లో పారితోషికాలు లేని పనులే అధికంగా ఉన్నాయని అన్నారు. 32 రకాల రిజిస్టర్స్, రికార్డ్సను ఆశాలు రాస్తున్నారని వాటిని ప్రభుత్వం ప్రింట్ చేసి ఇవ్వాలని అన్నారు. పరీక్ష కేంద్రాల, ఎలక్షన్ కేంద్రాల్లో సైతం ఆశలకు డ్యూటీలు వేస్తున్నారని, ఇన్సెంటివ్ ఇవ్వడం లేదన్నారు. గత సంవత్సరంలో లెప్రసీ, టీబీ డబ్బులు ఇప్పటికి చెల్లించలేదని అన్నారు. టీబీ పేషెంట్ల స్పూటమి డబ్బాలు ఆశాలతో మో పించే దుర్మార్గపు పద్ధతులను విడనాడాలని అన్నారు. జాబ్ చార్ట్ ఇవ్వాలని, పెండింగ్ పీఆర్సీ ఏరియర్స్ చెల్లించాలని, 16నెలల కరోన ఇన్సెంటివ్ ఇవ్వాలని అన్నారు. ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని, పీఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. సీఐటీయూ జిల్లా నాయకులు గుండె బోయిన రవిగౌడ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఆర్ నీలదేవి,మంజుల, ఈశ్వరి, రమ, సరిత, దేవి, ఆదిలక్ష్మి, మాధవి, వినోద, రజిత, నాగమణి, స్వరూప, శ్రీలత, సులోచన, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచార సభగా...

అసెంబ్లీ సమావేశాలు : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ - ములుగు



ఎన్నికల ప్రచార సభగా అసెంబ్లీ సమావేశాల జరిగాయని, ప్రజల సమస్యలను పక్కనపెట్టి ప్రభుత్వం డబ్బా కొట్టుకోవడం తప్ప ప్రజలకు ఒరిగింది ఏం లేదని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న తరువాత సీతక్క మాట్లాడుతూ.... నాలుగు రోజులుగా జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలు సమయం పద్ధతి ప్రకారం జరగట్లేదని, క్వశ్చన్ అవర్ ఉంటదో , జీరో అవర్ ఉంటాదో లేదో తెలియడం లేదని, అప్పటికప్పుడు తెలుసుకొని సబ్జెక్ట్ మాట్లాడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. ప్రతిపక్షాలకు మాట్లాడిచ్చే అవకాశమే ఉంటలేదన్నారు. మొదటి రోజు సంతాపదినాలకే పూర్తయిందని, రెండవ రోజు క్వశ్చన్ అవర్, మూడవరోజు జీరో అవర్ కాంగ్రెస్ వాళ్లకు అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్ వాళ్లే సమయం మొత్తం మాట్లాడుతున్నారన్నారు. జీరో అవర్ లో తమలాంటి వెనుకబడిన ప్రాంతాల వారికి రాష్ట్రంలో ఉన్న రకరకాల ఉద్యోగస్తులు బాధల గురించి అసెంబ్లీలో మాట్లాడదామనుకుంటే ఏ ఒక్క సమస్యను ప్రస్తావించకుండా గొంతు నొక్కే ప్రయత్నం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్‌లకు ఓల్డ్ పెన్షన్, టీఏ,డీఏలు, సత్తుపల్లిలో ట్రైబల్ బెటాలియన్‌కు ట్రాన్స్‌ఫర్లు, ప్రమోషన్లు లేవని, స్పెషల్ కేటగిరి లోనే ఉన్నారని, వరద బాధితుల సమస్యలు లేనట్టు సంబరాలు జరుపుకుంటున్నారని అన్నారు. మల్లంపల్లి మండలం , గ్రామపంచాయతీ కార్మికులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామ మహిళా సంఘాలు, సీఏ లు, సిఆర్పి లు, ఆరోగ్య శ్రీ లో పని చేసే వారు. గోపాలమిత్ర,ఆరోగ్య మిత్ర రకరకాల శాఖలో పనిచేసే వారి సమస్యలపై మాట్లాడే అవకాశం ఇవ్వ ట్లేదన్నారు. అబద్ధాలను ప్రచారం చేసుకోవడానికి ఈ ప్రభుత్వం అసెంబ్లీని వేదికగా ఉపయోగించుకుంటున్నారని అన్నారు. మంచినీళ్ల గురించి తీస్తే తప్పు పడుతున్నారని, ప్రజలు చాలామంది ప్రైవేటు క్యాన్లు తెప్పించుకుని తాగుతున్న పరిస్థితి ఉందన్నారు. ప్రజల సమస్యలు గాలికి వదిలేసి అసెంబ్లీలో లేని రేవంత్ రెడ్డి గురించి, కాంగ్రెస్ నాయకుల గురించి మాట్లాడుతున్నారని అన్నారు. తాము ఏదైనా మాట్లాడితే పక్కదారి పట్టిస్తున్నారని వాపోయారు. ఈ అసెంబ్లీ సమావేశాలను ఎన్నికల గురించి పెట్టుకునే తప్ప ప్రజల సమస్యల గురించి మాట్లాడి చర్చిస్తాననుకుంటే చర్చించలేదని అన్నారు. ప్రభుత్వం అధి కారపక్ష సభ్యులకు గంటల కొద్ది సమయమిచ్చి మాట్లాడించడం ఎందుకని ఆమె ప్రశ్నించారు.



వరద భాధితులకు అండగా నిలిచిన

ములుగు పోలీస్ బృందం

ఎస్పి గాష్ ఆలం పిలుపుతో కదిలిన వైద్య బందం
మెగా వైద్యశిబిరంతో పాటు ఇంటి సామాగ్రి అందజేత

నవతెలంగాణ - ములుగు

వరదల్లో సర్వం కోల్పోయిన బాధితులను ఆదుకోవాలని జిల్లా ఎస్పీ గౌస్ అలం పిలుపుమేరకు ఏటూరునాగారం ఏఎస్పి సిరిశెట్టి సంకీర్త ఆధ్వర్యంలో ఆదివారం వైద్య బృందం బాధితులకు చేయూతనిచ్చేందుకు ముందుకు వచ్చారు. ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండలం గిరిజన భవన్‌లో వరదల వల్ల నష్టపోయిన పలు గ్రామాల ప్రజలకు చేయూత అందించారు. భారీ వర్షాలకు సర్వం కొల్పోయి ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు హైదరాబాద్‌కు చెందిన యూత్ ఫర్ యాంటీ కరప్షన్ వీ ఫర్ ఉమెన్ సంస్థ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించి వరద బాధితులకు మందులు పంపిణీ చేశారు. సుమారు 350మందికి సబ్బులు, బకెట్స్, దుస్తులు, ప్లేట్స్, బల్బ్స్, కిరణా సామాగ్రి పంపిణి చేసారు. అనంతరం ఏఎస్పి మాట్లాడుతూ హైదరాబాద్ యూత్ ఫర్ యాంటీ కరప్షన్, వీ ఫర్ ఉమెన్ సంస్థలు వచ్చి సహాయం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. దొడ్ల, కొండాయి, మల్యాల, ఎలిశెట్టిపల్లి, చెలపాక, కొమురం భీమ్ నగర్, దొడ్ల కొత్తూరు, గంటల కుంట, గుర్రాల బావి,అల్లం వారి ఘనపూర్, గుండెన్గా వాయి, చింతల మోర్చా నుండి ప్రజలు తరలి రాగా అరందరికీ వైద్య సేవలందించారని, ఏటూర్ నాగారం పోలీసులు పులిహోర ప్యాకెట్స్ పంపించారని అన్నారు. కొంత సామాగ్రికి ఇంటర్నేషనల్ చాంబర్ ఆఫ్ పబ్లిక్ రిలేషన్స్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజయ్ కుమార్ అగర్వాల్, జెమ్ ఓపెన్ క్యూబ్ సిఈఓ పి. వినోద్ కుమార్ సహకారం అందించారు. ఈ కార్యక్ర మంలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి, వీ ఫర్ ఉమెన్ పౌండర్ డాక్టర్ ప్రతిభాలక్ష్మి, ఏటూరునాగారం సిఐ మండల రాజు, ఎస్ఐ గుర్రం కష్ణప్రసాద్, డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ మదన్ మోహన్, యూత్ ఫర్ యాంటీ కరప్షన్ మీడియా కార్యదర్శి జయరాం, ములుగు జిల్లా అధ్యక్షుడు పంబిడి శ్రీధర్‌రావు, సభ్యులు అభిరాం, అశ్విని, కొక్కుల ప్రశాంత్, ఎస్.కె ముస్తఫా, సుకుమార్, బ్రహ్మాచారి, నాగరాజు, రవి ప్రసాద్, యాకూబ్, బోయిని రాజు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా గాయకుడు గద్దర్ మరణం తీరని లోటు

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రజా గాయకుడు గద్దర్ కొన్ని దశాబ్దాల పాటు తన పాటల ద్వారా అణగారిన వర్గాల వారిని చైతన్యం చేశాడని, ఆయన మరణం తీరని లోటని టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఆదివారం గద్దర్ మరణ వార్త తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు వెంటనే భూపాలపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యనారాయణరావు మాట్లాడుతూ.. ప్రజా యుద్ధనౌకగా పేరొందిన గద్దర్, పీపుల్స్ వార్ అనంతరం తెలంగాణ ఉద్యమాల్లో తన గళంతో కోట్లాది మంది ప్రజలను ఉత్తేజపటిచారని గుర్తు చేశారు. పేదింట్లో పుట్టిన గద్దర్ ప్రజల మనిషిగా ఎదిగి అందరి గుండెల్లో స్థానాన్ని సంపాదించుకున్నారు అని జీఎస్సార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మధు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఎన్.ఎస్.యు. ఐ జిల్లా ప్రెసిడెంట్ బట్టు కరుణాకర్, ముఖ్య నాయకులు బుర్ర కొమురయ్య, అంబాల శ్రీనివాస్, వెంకీ యాదవ్, రూరల్ యూత్ ప్రెసిడెంట్ తోట రంజిత్, పొనగంటి శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, బౌత్ రాజేష్, విజయ్, పుల్ల మహేష్, ఖాసిం తదితరులు ఉన్నారు.



బహిరంగ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

భూపాలపల్లి జిల్లా కేంద్రములోని భారత్ ఫంక్షన్ హాల్ లో నేడు సోమవారం జరిగే బీసీ భారీ బహిరంగ సభను బీసీలు విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి విజయగిరి సమ్మయ్య పిలుపునిచ్చారు. సంఘం జాతీయ అధ్యక్షులు,రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు ఎర్రం సత్యనారాయణ ముఖ్య అతిథులుగా వస్తున్నారని తెలిపారు. ఆదివారం మండలంలోని మల్లారం గ్రామంలో బీసీ కుల సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న 56శాతం బీసీలు వెనుకబడ్డారని తెలిపారు. ఉద్యోగ, రాజకీయపరంగా చట్టసభ రిజర్వేషన్లు లేకపోవడం బాధాకరమని,10 శాతం ఉన్న అగ్ర నాయకులు రాజ్యం ఏలుతున్నారని చెప్పారు. బీసీలను ఓటు బ్యాంకును దండుకుంటున్నారని, బీసీ రాజ్యాధికారణకై ఐక్య ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలు సంఘాల మండల నాయకులు విజయగిరి రాజు, గంగాధరి గౌడ్, సమ్మయ్య గౌడ్, శ్రీనివాస్, మధు, రవి, ఎండి అఖిల్, హరీష్, సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



2018కి ముందు తీసుకున్న రైతుల పంట రుణం

వడ్డీతో సహా చెల్లించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ - ములుగు

2018కి ముందు తీసుకున్న రైతుల పంట రుణం వడ్డీతో సహా చెల్లించాలని కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాజేందర్ గౌడ్ మాట్లాడారు. రైతు రుణమాఫీ అందరికీ వర్తింపజేయాలని, నాలుగున్నర ఏళ్లుగా మాఫీ చేయకపోయేసరికి వడ్డీ విపరీతంగా పెరిగిందని, వడ్డీతో సహా రుణ మాఫీ చేయాలన్నారు. 2018 సంవత్సరంకు ముందు లక్ష రూపాయల లోపు రుణం తీసుకున్న వారికి మాఫీ అని ప్రకటించడం విడ్డూరమని అన్నారు. 2018 తరువాత రునం తీసుకున్నవారు రైతులు కారా అని ఎద్దేవా చేశారు. వరదల వల్ల నష్టపోయిన రైతులకు అండగా నిలబడాలని సూచించారు. ఎన్నికల సమయం రాగానే రుణమాఫీ గురించి కేసీఆర్ మాట్లాడడం ఎన్నికల స్టంట్ అని విమర్శించాఉరు. కాంగ్రెస్ పార్టీ అధికంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ, ధరణి పోర్టల్ రద్దు చేస్తామని తెలిపారు. సాగు చేసుకునే ప్రతి ఒక్కరికీ పట్టాలు అందిస్తామని, రైతు బంధు పట్టాదార్లకు, కౌలు రైతులకు రైతు బంధు అందిస్తామని అన్నారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బానోత్ రవిచందర్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్, ములుగు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి, నల్లెళ్ళ భరత్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నూనేటి శ్యామ్, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుంటోజు శంకర్, చక్రపు రాజు, ఎంపీటీసీ మావురపు తిరుపతి రెడ్డి, ములుగు పట్టణ అధ్యక్షులు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా భారత జాగృతి వార్షికోత్సవం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

భారత జాగతి వార్షికోత్సవం పురస్కరించుకొని ఆదివారం భారత జాగతి జిల్లా అధ్యక్షుడు మాడ హరీష్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. జయశంకర్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లి అంబేడ్కర్ సెంటర్ లో ఏర్పాటు చేసిన జెండా గద్దె వద్ద జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాడ హరీష్‌రెడ్డి భారత జాగృతి జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చీకటి గణేష్, కిరణ్, రమాదేవి, సునీత, కుమారస్వామి, గాజుల అరుణ్, శ్రీనాథ్, వినయ్‌కుమార్, రాజు కుమార్, మనోజ్ కుమార్, సాకేత్, సంజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.





జయశంకర్ సార్ సేవలు చిరస్మణీయం

జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్

నవతెలంగాణ-భూపాలపల్లి

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆయన జీవితాన్ని త్యాగం చేశారని, ఆయన తెలంగాణ సాధన కోసం చేసిన సేవలు చిరస్మరణీయమని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. ఆదివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలంగాణ సిద్ధాంతకర్తగా, తొలి తరం ఉద్యమకారుడిగా ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతపై జయశంకర్ పుస్తకాలు రాసి తెలంగాణలోనే కాకుండా, దేశంలోని ఇతర ప్రాంతాల్లో ప్రసంగాలు చేశారని గుర్తు చేశారు. జయశంకర్ సార్ తన ఆస్తిని, జీవితాన్ని, ఊపిరిని తెలంగాణ కోసం అంకితం చేశారని కొనియాడారు.

ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు

స్వరాష్ట్ర సాధన కోసం నిరంతరం పరితపించి, తెలంగాణ ప్రజలలో చైతన్య దివిటీ వెలిగించిన గొప్ప మేధావి, ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ అని జిల్లా ఎస్పీ పుల్లా కరుణాకర్ అన్నారు. జయశంకర్ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జయశంకర్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమిచ్చే ఘన నివాళి అన్నారు. ఆయనవెంట అదనపు ఎస్పీ అడ్మిన్ రామోజు రమేష్, ఇన్‌స్పెక్టర్లు రాజేశ్వరరావు, వెంకట్, శ్రీకాంత్, రత్నం, అడిషనల్ ఎస్పీ ఏఆర్ వి శ్రీనివాస్, భూపాలపల్లి సిఐ రామ్ నరసింహారెడ్డి, భూపాలపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎస్ వెంకట రాణి సిద్దు, వైస్ చైర్మన్ హరిబాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బుర్ర రమేష్, తదితరులు ఉన్నారు.

చిట్యాల : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్ని చిట్యాల పోలిస్ స్టేషన్‌లో సెకండ్ ఎస్ఐ ఎండి శాఖాన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని నవాబుపేట సర్పంచ్ కొసిరెడ్డి సాయి సుధా రత్నాకర్ రెడ్డి అన్నారు. గ్రామంలో ఆచార్య జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. వార్డ్ మెంబర్ మదరపు రాజు కాల్వ అశోక్ రెడ్డి బొమ్మ శ్రీనివాస్ మోత్కూరి సమ్మయ్య దానవెని ప్రవీణ్ అనగానీ తిరుపతి మండల రాములు తదితరులు పాల్గొన్నారు

మహాదేవపూర్ : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సర్పంచ్ శ్రీపతిబాపు జయశంకర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. మహనీయుల ఆశయాలు కొనసాగించాలన్నారు. వార్డు సభ్యులు కడార్ల శంకర్,భరాస మండల యూత్ అధ్యక్షులు లీం ఖాన్, నాయకులు సట్ల సత్యనారాయణ,జాడి గట్టయ్య, కిష్టయ్యగౌడ్ పాల్గొన్నారు.

మహదేవపూర్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జయశంకర్ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ఎంపీపీ రాణిబాయి రామారావు, ఎంపీడీవో ఏ రవీంద్రనాథ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహాదేవపూర్ పోలిస్ స్టేషన్లఓ సీఐ కిరణ్ ఆధ్వర్యంలో జయశంకర్ జయంతిని ఘనంగా జరిపారు. ఎస్సైలు రాజ్‌కుమార్, భవాని సెన్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శంకరయ్య , కానిస్టేబుల్లు ధనుంజయ్, శ్యాంసుందర్, తిరుపతి, విక్రాంత్, అన్వేశ్, సిబ్బంది పాల్గొన్నారు.

గణపురం : తెలంగాణ ఉద్యమ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివి అని ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. ఆదివారం స్థానిక పోలిస్ స్టేషన్‌లో జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. పోలిస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డెస్క్ : ఏటూనాగరం మండలం కొండాయి గ్రామంలో జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఆధ్వర్యంలోఆదివారం జయశంకర్ సార్ జయంతి సందర్భంగా వరద బాధితులకు నిత్యావసర వస్తువులు, దుస్తులు, చిన్న పిల్లలకు ఆట వస్తువులు పంపిణీ చేశారు. ఎస్సై సంకేత్, సీఐ మండల రాజు, సబ్ ఇన్స్పెక్టర్ గుర్రం కృష్ణ ప్రసాద్ గౌడ్, జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి పాల్గొని మాట్లాడారు. మృతి చెందిన కుటుంబ సభ్యులకు తమ వంతు సహాయం తప్పకుండా తొందరగానే అందజేస్తామని చెప్పారు వర్కింగ్ ప్రెసిడెంట్ సాంబరాతి పోషన్న, ఫౌండేషన్ వైస్ చైర్మన్ సాగర్, జిల్లా ఇన్‌చార్జి ప్రవీణ్ జనరల్ సెక్రటరీ రాంబాబు, జాయింట్ సెక్రటరీ రాజు























కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కాటారం : కాటారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పోలీస్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ రంజిత్ రావు, ఎస్సైలు అభినవ్, సురేష్, ప్రసాద్ తదితరులు



పాల్గొన్నారు.

మొగుళ్ళపల్లి : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సుజాత, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శ్రీధర్‌లు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జెడ్పీటిసి జోరుక సదయ్య,నాయకులు సంజీవరెడ్డి, పున్నం చందర్ రావు లు,కో ఆప్షన్ సభ్యులు రహీం,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు : మండల కేంద్రమైన తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపాల్, భూపాలపల్లి జిల్లా నోడల్ అధికారి దేవరాజం ఆదేశాల మేరకు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అధ్యాపకులందరూ జయశంకర్ చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ ప్రవీణ్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రవీందర్, అధ్యాపకులు నరేందర్, వెంకట్ రెడ్డి, కరుణాకర్, స్వరూప, నరేష్, రమేష్, భరత్ రెడ్డి, రవి కళాశాల సిబ్బంది రాములు, షబ్బీర్ పాల్గొన్నారు.

గణపురం : గణపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. టౌన్ అధ్యక్షులు గుర్రం తిరుపతిగౌడ్, ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షులు బోయిని సాంబయ్య ముదిరాజ్, యూత్ నాయకులు దివి వంశీ నాయుడు, వాజిత్, సాయిరాం, అభి, గౌతమ్, సందీప్, సోషల్ మీడియా కన్వీనర్ హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను ఆదివారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు అంకం రాజేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఎంపీపీ పున్నం లక్ష్మి రవి,జిల్లా సీనియర్ నాయకులు మోడెం ఉమేష్‌గౌడ్, ఎంపీటీసీలు మైస బిక్షపతి, కేశిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, అయిలి శ్రీధర్ గౌడ్,గండ్ర యువసేన మండల అధ్యక్షులు గంజి రజినీకాంత్, యూత్ అధ్యక్షులు పేరాల ప్రశాంత్ రావు, బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో ఆర్డినేటర్ దాట్ల రాజేందర్, గుంటోజు కిషన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఆధ్వర్యంలో ....

ములుగు : ఏటూర్ నాగారం మండల కేంద్రంలో ఎస్టీయూ ఏటూర్‌నాగారం మండలశాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. అధ్యక్షులు మంచర్ల టవివీరభద్రం మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ ఆయన జీవితాన్ని తెలంగాణ రాష్ట్రం కోసం ధారపోసారని అన్నారు. దశాబ్దాల తెలంగాణ ఉద్యమంలో ఆది నుంచి ఆయనది అలుపెరగని పోరాటం అని అన్నారు. మండల ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ రాంబాబు మాట్లాడుతూ ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సార్‌కి పార్టీలు లేవు.. ప్రత్యేక జెండాలు లేవు.. ప్రత్యేక ఎజెండాలు లేవు అని, జీవితమంతా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కొరకే త్యాగం చేశారన్నారు. మండల అసోసియేషన్ అధ్యక్షులు అడప రాజేందర్, ఉపాధ్యాయులు ఎస్టీయు జిల్లా నాయకులు ఉత్నూరి రాంబాబు, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఎస్పీ నాయుడు పాల్గొన్నారు.

పలిమెల : ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా పలిమెల మండల పరిషత్ కార్యాలంలో జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

మల్హర్‌రావు : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో, తాడిచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ సార్ చిత్రపటానికి ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు. ఎంపీడీవో ప్రకాష్ రెడ్డి ఆఫీస్ సిబ్బంది తిరుపతి హాజరయ్యారు.

పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం

జిల్లా వైద్యశాఖ అధికారి అల్లం అప్పయ్య

నవతెలంగాణ - ములుగు

పరిసరాల పరిశుభ్రతతోనే మెరుగైన ఆరోగ్యం సాధ్యమవుతుందని జిల్లా వైద్య శాఖ అధికారి అల్లం అప్పయ్య అన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సూచనల మేరకు ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు 10 నిమిషాలు ప్రతి ఒక్కరు ఇంటి పరిసరాల్లోని నీటి తొట్టిలను, నీటి గుంతలను, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ఆదివారం జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కూడా పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం చేపట్టారు. రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డీఎంహెచ్ఓ తన సిబ్బందితో కలిసి పరిసరాల పరిశుభ్రత పాటించారు. స్టాఫ్ నర్స్ రాణి, సూపర్వైజర్ ఉషారాణి, వర్కర్ రాజయ్య పాల్గొన్నారు.

విపత్తులో అండగా ఉందాం : తస్లీమా మహ్మద్

నవతెలంగాణ - ములుగు

అకాల విపత్తుతో నష్టపోయిన వరద బాధితులకు అండగా ఉందామని సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ అన్నారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాలతో వెంకటాపూర్ మండలం భూర్గుపేట గ్రామంలో వరద ముంపుతో ఇండ్లు కూలిపోయి ఆస్తి నష్టంతోపాటు, ప్రాణ నష్టం జరిగి గ్రామం మొత్తం ఆగమ్యగోచరంగా మారింది. ఆదివారం భూర్గుపేట గ్రామానికి వెళ్ళిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ ఆధ్వర్యంలో వరద ముంపుతో సర్వం కోల్పోయిన 72 బాధిత కుటుంబాలకు బియ్యం, నిత్యావసర సరుకులు అందించి ఆసరాగా నిలిచారు. వరదలో కొట్టుకుపోయి మరణించిన కుటుంబానికి 50 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులతో పాటు 2 వేల రూపాయలు సాయం అందించారు. విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలవాలని కోరారు. తస్లీమా వెంట సర్వర్ చారిటబుల్ ట్రస్ట్, ఫౌండేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

దేవాలయానికి విరాళం

నవతెలంగాణ-గణపురం

శ్రీ పట్టాభి సీతారామచంద్రస్వామి దేవాలయానికి అభివద్ధిలో భాగంగా ఆదివారం పలువురు దాతలు విరాళం అందించారు. మంద సువర్ణ రమేష్ బాబు రూ.11016, మోడం అనూష ప్రవీణ్ కుమార్‌గౌడ్ రూ.5000, నాయకపు శ్రీకాంత్ గౌతమి దంపతులు రూ.10,116 ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ కు అందజేశారు.

మానవత్వం చాటిన దివ్యాంగురాలు

పెన్షన్ డబ్బుల తో బియ్యం విరాళం అందించిన వైనం

నవతెలంగాణ -గణపురం



ఆమె ఒక దివ్యాంగురాలు వరద బాధితుల కోసం తాను ఏదో ఒక సహాయం చేయాలనే తపనతో ఆమెకు వచ్చిన పెన్షన్ డబ్బులు తో 25 కేజీల బియ్యాన్ని కొనుగోలు చేసి సేవ్ ఆర్గనైజేషన్ సొసైటీ కి అందించి మానవత్వాన్ని చాటు కుంది. మండల కేంద్రానికి చెందిన తరిగొప్పుల. నైమిష. ఒక దివ్యంగురాలు ఆమెకు వచ్చిన పెన్షన్ డబ్బులతో తన తండ్రి సహాయంతో బియ్యాన్ని కొనుగోలు చేసి వరద బాధితుల కోసం అందించి శరీరానికి అవటితనం మనసుకు కాదని నిరూపించింది.

తల్లిని పట్టించుకోని కొడుకులు

కౌన్సిలింగ్ ఇచ్చిన ఫ్రెండ్లీ పోలిస్

నవతెలంగాణ-చిట్యాల



తల్లిని పట్టించుకోకుండా వదిలివేసిన కొడుకులకు పోలీసుల ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ ఇచ్చి తిరిగి కొడుకుల చెంతకు చేర్చి మానవత్వం చాటుకున్న చిట్యాల ఫ్రెండ్లీ పోలీస్ ఎస్ఐ ఎండి శాఖన్ ఆదివారం ఆయన తెలిపిన ప్రకారం మండలంలోని కైలాపూర్ గ్రామానికి చెందిన వృద్ధురాలు కొడాలి కొమరమ్మ ఇల్లు ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నేలమట్టం అయింది. దీంతో చేరదీయాల్సిన కొడుకులు పట్టించుకోకపోవడంతో అనాథగా మారింది. నిలువ నీడ లేక..తినడానికి తిండి లేక..కూలిన ఇంటి వద్దనే ఉంటూ..చుట్టుపక్కల వారి ఇళ్లలో అడుక్కుంటూ.. జీవనాన్ని కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఆ వద్దురాలు చిట్యాల సెకండ్ ఎస్ఐ షాఖాన్‌ను సంప్రదించింది. ఈ సందర్భంగా మానవ త్వంతో స్పందించిన ఆయన ఆ వృద్ధురాలి గోడును విని, కొడుకులను పోలీస్ స్టేషన్ కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. వారికి తల్లి ప్రేమను తెలియజేసి వృద్ధురాలిని కొడుకుల చెంతకు చేర్చారు. కాగా ఎస్ఐ షాఖాన్‌ను పలువురు ప్రశంసిస్తున్నారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ.. కన్న తల్లిదండ్రులను పట్టించుకోని వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నవతెలంగాణ-టేకుమట్ల

మండలంలోని రాఘవరెడ్డి పేట గ్రామానికి చెందిన గొల్లపల్లి కొమురయ్య (65) టేకుమట్ల రాఘవరెడ్డి పేట గ్రామాల మధ్యన ఉన్న వాగులో పడి ఆదివారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొమురయ్య కిరాణం సామాను తీసుకురావడానికి టేకుమట్లకు వెళ్తుండగా రాఘవ రెడ్డి పేట టేకుమట్ల వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు నీట మునిగిపోయాడు. కొందరు మత్స్యకారులు వాగులో చేపలు పడుతుండగా గమనించి అతడిని ఒడ్డుకు తీసుకువచ్చేసరికి అప్పటికే మృతిచెందాడు. మృతుడి కుమారుడు గొల్లపల్లి సంతోష్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గట్ల సుధాకర్ తెలిపారు.

ప్రధాన కాలువల గండ్లను ఎంపీపీ పరిశీలన

నవతెలంగాణ-గోవిందరావుపేట




మండలం లోని బుస్సాపూర్ గ్రామంలో ప్రధాన కాలువల గండ్లను ఆదివారం ఎంపీపీ సుడి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు సూరపనేని సాయికుమార్ పరిశీలించారు. ప్రధాన కాలువైన నరసింహుల కాలువ, రాళ్లమాటు, సద్దిమడుగు, పలుసామాటు ,మరికొన్ని కాలువలను సందర్శించి జరిగిన నష్టాన్ని వెనువెంటనే తహసిల్దార్‌కి తెలియజేశారు. గండ్లను పూడ్చడం కోసం అయ్యే ఖర్చు అంచనా వేయాలని నీటిపారుదల శాఖ అధికారులను కోరారు. నేడు రైతులతో ములుగు జిల్లా కలెక్టర్‌ని కలిసి సమస్యలకు పరిష్కారమ య్యేలా చూస్తానని అన్నారు. ఎవరు కూడా ఆందోళన పడవద్దని అండగా ఉంటామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సింగం చందు శ్రీలత, గోవిందరావుపేట అధికార ప్రతినిధి భూ రెడ్డి మధు, ప్రధాన కార్యదర్శి లకావత్ నరసింహనాయక్, పృథ్వీరాజ్, ఊట్ల మీడియా కోఆర్డినేటర్, చింతల లింగారెడ్డి, కె రాంబాబు, గురువయ్య, గోనే రామ్ రెడ్డి, ఎస్ సాంబయ్య, అంగిని నాయుడు, మీస రాజు, కిషన్, జయపాల్ రెడ్డి, భూక్య దేవా నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా అమ్ముతున్న మోడీ

ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి.
సింగరేణి కార్మికులకు ఇన్ కంట్యాక్స్ రద్దు చేయాలి
సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు
ఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ వాసిరెడ్డి సీతారామయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ కారుచౌకగా అమ్ముతున్నడని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని, సింగరేణి కార్మికులకు ఇన్ కంట్యాక్స్ రద్దు చేయాలని,పెండింగ్లో ఉన్న సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి సమరశీలా పొటాలకు సిద్ధం కావాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి, వేజ్ బోర్డు మెంబర్ వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు. ఆదివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ఇల్లందు క్లబ్ హౌజ్లో ఏఐటీయూసీ భూపాలపల్లి 9వ బ్రాంచ్ మహసభలు డిప్యూటి సెక్రెటరీ కొరిమి రాజకుమార్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముందుగా ఏఐటియుసి కొమురయ్య భవన్ నుండి కార్మికులంతా అంబేద్కర్ సెంటర్ మీదుగా భారీ ర్యాలీగా బయలు దేరి మంజూర్ నగర్ లోని ఇల్లందు క్లబ్ హౌజ్ వరకు చేరుకొని ముందుగా అక్కడ అరుణ పతకాన్ని ఎగురవేసి మహసభలను ప్రారంభించారు. ఈ మహ సభలకు వేలాది మంది కార్మికులు హాజరైనారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వాసిరెడ్డి సీతారామయ్య హజరై మాట్లాడుతూ... కేంద్రంలో నరేంద్ర మోడి ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా ఆదాని, అంబానిలకు అమ్ముతున్నాడని విమర్శించారు. పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను 4కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తున్నాయన్నారు. లాభాల్లో ఉన్న ఎల్ఐసి, సింగరేణి, ఏర్ లైన్స్, ఓడరేవులు, విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వర్యం చేసి పెట్టుబడుదారులకు కట్టబెడుతున్నారని అన్నారు. సింగరేణిలో కాస్ట్రాక్టీకరణ ఉండదని చెప్పిన కేసీఆర్ గద్దెనెక్కిన తర్వాత కాంట్రాక్ట్ కార్మిక విధానాన్ని సింగరేణిలో అత్యంత వేగంగా అమలు చేస్తుందని అన్నారు. సింగరేణిలో బొగ్గు తీసే పని సింగరేణి సంస్థ మాత్రమే తీయాలనే ఏఐటియుసి అగ్రిమెంట్‌ను తుంగలో తొక్కి ప్రైవేట్ కార్మికులకు బొగ్గు తీసేపనిలో కాంట్రాక్ట్ కార్మికులను పెట్టుకుంటుందని అన్నా రు. దీంతో సింగరేణి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుం దన్నారు. సింగరేణి ఎన్నికల్లో టిబిజికెఎస్ ఓడిపోతుందని, దాని ప్రభావం జనరల్ ఎన్నికల్లో పడుతుందని ఓటమి బయంతోనే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలను ఎన్నిక లను జరపడంలేదని విమర్శించారు. సింగరేణి కార్మికులకు ఇన్‌కమ్‌ట్యాక్స్ రద్దు చేస్తానని చెప్పిన కెసిఆర్ ఇప్పటి వరకు ఆచరణలో సాధ్యం కాలేదని అన్నారు. ప్రతి సింగరేణి కార్మికుల సొంతింటి కల నెరవేర్చాలని, ప్రతి కార్మికునికి 250 గజాల ప్లాట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి వడ్డీలేని రుణం అందిచాలని కోరారు. సింగరేణి కొత్తగనులు, ఓపెన్ కాస్టు ప్రాంభించాలని కోరారు. సింగరేణిలో రాజకీయ జోక్యం వద్దని, లాబాల బోనస్ 35 శాతం వాటా దీపావళి బోనస్, 11వ వేజ్ బోర్డు ఏరియర్స్ నకాలంలో చెల్లించాలన్నారు. సింగరేణిలో మహిళ రిజర్వేషన్ అమలు చేయాలన్నారు. లేదంటే పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఏఐటీయూసీ అడిషనల్ సెక్రెటరీలు మిర్యాల రంగయ్య, డిప్యూటీ ప్రధాన కార్యదర్శిలు బాజీసైదా, సారయ్య, కొరిమి రాజ్ కుమార్, వీర భద్రయ్య, భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి మోటపలుకుల రమేష్, ఏఐటియు ప్రధాన కార్యదర్శి క్యాతరాజ్ సతీష్, బ్రాంచ్ కమిటి సభ్యులు, అన్నిగనుల, డిపార్టుమెంట్ల పిట్సక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి



నవతెలంగాణ-శాయంపేట

ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. మండలంలోని నేరేడుపల్లె గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు వెంకటరామిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్నారు. వెంకటరామిరెడ్డికి మంజూరైన రూ.3లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం హైదరాబాదులోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో అతని కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందజేశారు.

ప్రజలకు కష్ట సుఖాల్లో అండగా ఉంటా



నవతెలంగాణ-ఆత్మకూర్

ఆత్మకూర్ మండల ప్రజల కష్టసుఖాల్లో అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తనుగుల సరోజన ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. అనంతరం మాట్లాడారు. కష్ట సుఖలాల్లో వారి కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. మండలంలోని ప్రజలకు ఆపదలో ఉంటే వెంటనే వస్తానన్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల నాయకులు వెల్దే ప్రసాద్, కాంగ్రెస్ మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, సుకుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు ఘన సన్మానం



నవతెలంగాణ-చెన్నరావుపేట

మండలంలో తెలంగాణ తల్లీ విగ్రహం వద్ద ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన ఉద్యమ కారులను బీఆర్ఎస్ మండల యువ నాయకుడు కంది కృష్ణచైతన్యరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాడిన ఉద్యమకారులను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ నాడు ఉద్యమకారునిగా పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమంలో మండల పరిధిలోని 40 మంది ఉద్యమ కారులు ముందుండి పోరాడారని, అమరవీరుల త్యాగాలు, కేసీఆర్ వ్యూహాలు, ఉద్యమకారుల పోరాటాలు వల్లనే తెలంగాణ సాధ్యమైందన్నారు. అలాగే నాటి ఉద్యమకారుడు ప్రస్తుత శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి అసెంబ్లీలో ఉద్యమకారుల తరుపున మాట్లాడడం వారికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేసి ఆదుకోవాలని కోరడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కుండే మల్లయ్య, మాజీ జెడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, జడ్పికో ఆప్షన్ సభ్యుడు రఫీ, పరకాల కొమురయ్య, ఆంగోతు వీరాసింగ్, సాధు నర్సింగరావు, పుప్పాల రజిత, కడగండ్ల యాకయ్య, రాజులపాటి అశోక్, నమిండ్ల సురేష్, కందకట్ల సాంబయ్య, పిండి భిక్షపతి, మూడు రమేష్, ఎడ్ల మల్లయ్య, నర్మెట్ట సాంబయ్య, కౌడగని రాజీరు, గుగులోతు రాజేందర్, నూకల ముత్తయ్య, గట్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నాం



నవతెలంగాణ-హనుమకొండచౌరస్తా

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుపై, టిడిపి కార్యకర్తల పైన నాయకులపైన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ అర్చన పల్లి విద్యాసాగర్‌రావు తీవ్రంగా ఖండించారు. హనుమకొండలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్నమయ్య జిల్లా, అంగళ్ళ బస్టాండ్ సర్కిల్ ఏరియాలో పుంగనూరు బైపాస్ సమీపంలోని వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, నాయకులు టిడిపి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు చేపడుతున్న సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి ప్రజాయాత్రను వైఎస్ఆర్‌సీపీ నాయకులు దాదాపు 200 మంది గుండాల మాదిరిగా వ్యవహరిస్తూ దాడి చేశారన్నారు. పోలీసుల ఎదురుగా ఇదంతా జరిగింది. పోలీసులు మాత్రం ప్రేక్షకపాత్ర వహిస్తున్నారు, వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన అఫ్గాన్ తాలిబండ్ల పరిపాలన కంటే ఘోరంగా వ్యవహరిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి 2024 ఎన్నికల్లో ఓడిపోతామని భయం పట్టుకుందని గుండాల్లాగా ప్రవర్తిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో వైయస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్ని రద్దుచేసి రాష్ట్రపతి పాలనను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని ఈసందర్భంగా అర్చనపల్లి విద్యాసాగర్ తెలియజేశారు. ఈకార్యక్రమంలో హనుమకొండ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఎండి.రహీం, వరంగల్ కోశాధికారి జయశంకర్, హనుమకొండ కోశాధికారి మనోహర్, హరి దాస్యం, సురేష్, తెలంగాణ చంద్రబాబు సేన అధ్యక్షులు సిహెచ్. రఘుబాబు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

సూపర్ మార్కెట్‌ను ప్రారంభించిన జీఎస్ఆర్



నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి వలిహైదర్-స్వరూప దంపతులు వీవీ సూపర్ మార్కెట్ ఏర్పాటు చేయగా ఆదివారం టీపీసీసీ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ గండ్ర సత్యనారాయణరావు, ఆయన సతీమణి ఘనపురం జడ్పీటీసీ గండ్ర పద్మలు పాల్గొని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాపారంలో అంచెలంచెలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, ఎంపీటీసీ గజ్జి ఐలయ్య, నాయకులు దుబాసి కృష్ణమూర్తి, చిందం రవి, రాజిరెడ్డి, కట్టయ్యలు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ-నడికుడ

మండలంలోని చర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2002-2003 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ముందుగా గురువులు, విద్యార్థులు సరస్వతీ మాత చిత్రపటానికి, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాల అలంకరణ చేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆత్మీయ సమ్మేళనంలో తమకు విద్యా బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఒకరికొకరు పరిచయం చేసుకుంటూ 20 సంవత్సరాల తర్వాత అందరం చదువుకున్న పాఠశాలలో కలవడం చాలా అపూర్వంగా, గర్వంగా ఉందని ఒకరికొకరు ఆనందాన్ని వ్యక్తపరిచారు. పాఠశాలలో చదువుకున్న మధురస్మృతులను నెమరు వేసుకున్నారు. స్నేహితుల దినోత్సవం రోజున అందరం కలుసుకోవడం సంతోషంగా ఉందని అలాగే ఒకరికొకరు స్నేహితుల రోజు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్నేహం చేయడానికి ఒకే వయసు, ఒకే హోదా, ఒకే అంతస్తు, ఉండక్కర్లేదు అర్థం చేసుకునే రెండు హృదయాలుంటే చాలని వారివారి అభిప్రాయాలు వెల్లడించారు. ఈకార్యక్రమంలో గురువులు అలాగే పూర్వ విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

గద్దర్ మృతిపై టీపీఎస్ నాయకుల సంతాపం

నవతెలంగాణ-పర్వతగిరి

ప్రజా గాయకుడు, ప్రజా యుద్ధనౌక గద్దర్ మృతి పట్ల తెలంగాణ అంబేద్కర్ సంఘం నాయకులు ఆదివారం సంతాపం తెలిపారు. ఈసందర్భంగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య మాట్లాడుతూ గద్దర్ ప్రపంచానికి ఒక మేలుకొలుపు, అతని మృతి విప్లవ లోకానికి తీరని లోటని పేర్కొన్నారు. ఆయనతో పాటు ఆసంఘం నాయ కులు మంద రవీందర్, రాజేందర్, నరసింగం, మురళి, రాజు తదితరులు పాల్గొన్నారు.

వద్దిరాజు గణేష్‌కు తూర్పులో అవకాశం కల్పించాలి

సీఎం కేసీఆర్‌ను కోరిన బ్రాహ్మణ ఐక్యవేదిక



నవతెలంగాణ-మట్టెవాడ

స్వరాష్ట్ర ఉద్యమంలో బ్రాహ్మణులను ఏకం చేసి వరంగల్ బార్ అసోసియేషన్ ద్వారా న్యాయవాదులను సంఘటితం చేసి ఉద్యమ కారునిగా రాష్ట్ర సాధనలో కేసీఆర్ వెంట నడిచి ఆయన సూచనల మేరకు ఏ పదవీ ఇచ్చినా ఆపదవీలో ఉన్న బ్రాహ్మణ ముద్దుబిడ్డ విద్యావేత్త మాజీ కార్పొరేటర్ వద్దిరాజు గణేష్‌ను వచ్చే ఎన్నికల్లో తూర్పు నియోజకవర్గంలో అవకాశం కల్పించాలని బ్రాహ్మణుల ఐక్య సంఘం ఆధ్వర్యంలో వీ కన్వెన్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావును బ్రాహ్మణుల ఐక్యవేదిక ద్వారా విన్నవించుకున్నారు. బ్రాహ్మణుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంగు ఉపేంద్రశర్మ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో బ్రాహ్మణులు తమవంతు పాత్రను పోషించారన్నారు. రాష్ట్రం సిద్ధించాక పురోహితులకు జీతభత్యాలు కేటాయించినందుకు ఆయనకు ఎల్లవేళలా కృతజ్ఞతలు తెలియజేసుకుంటామన్నారు. ఉద్యమ కాలంలో న్యాయవాదులను సమీకరించి పెద్దఎత్తున ఉద్యమం చేసిన వద్దిరాజు గణేష్‌కు సముచిత న్యాయం కల్పిస్తామని ఈమే రకు వరంగల్ తూర్పులో ఆయనకు అవకాశం ఇవ్వాలన్నారు. అనంతరం వద్దిరాజు గణేష్ మాట్లాడుతూ ఉద్యమ కాలం నుండి ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ కోసం ఎలా చెప్తే అలా పని చేశానని, 24వ డివిజన్ కార్పొరేటర్‌గా పోటీ చేయమంటే చేశానని మేయర్‌గా పోటీలో ఉన్నప్పటికీ సీఎం కేసీఆర్ సూచనల మేరకు తప్పుకున్నానని, మరోసారి సముచిత న్యాయం కల్పిస్తానని, ఆ సమయంలో సీఎం హామీ ఇచ్చారన్నారు. కార్పొరేటర్‌గా డివిజన్‌లో అభివృద్ధి పరిచి చూపించానని, బ్రాహ్మణుల తరపున తనకు వరంగల్ తూర్పులో అవకాశం ఇస్తే తూర్పు నియోజకవర్గ ప్రజలకు సేవ చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో వద్దిరాజు రాకేష్, రవీందర్‌రావు, ఆరెల్లి సుదర్శన్‌రావు, మోహన్‌శర్మ, విజయ భాస్కర్, మహేంద్ర ప్రసాద్, నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ



నవతెలంగాణ-మట్టెవాడ

తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్న ఆదేశాల మేరకు 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పనానవీన్ అధ్వర్యంలో ఇటీవల కురిసిన భారీ వర్షానికి సర్వం కోల్పోయిన సంతోషిమాత కాలనీ ప్రజలకు నిత్యవసర సరుకులు ఆదివారం అందచేశారు. నన్నపునేని నరేందర్ సుఖీభవ పౌండేషన్ ఫలనీ సేవాదళ్ గందె కల్పనా నవీన్ సంయుక్తంగా సుమారు 400 కుటుంబాలకు 28వ డివిజన్‌లో ఏసిపి బోనాల కిషన్, మట్టేవాడ సిఐ వెంకటేశ్వర్ల చేతుల మీదుగా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నిత్యవసర సరుకులు, బియ్యం, ఉల్లిగడ్డ ఆలుగడ్డ చింతపండు, ఉప్పు, కేజీ నూనె, కారంపొడి, పసుపు మొత్తం 18 రకాల కిట్‌లను అందచేశారు. నిత్యవసర సరుకులు ఇవ్వడంతో పాటు 500 మందికి భోజనం పెట్టి నిత్యవసర సరుకులు ఇచ్చిన సుఖీభవ పౌండేషన్ ఫలని సేవాదళ్ వారికి తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, కార్పొరేటర్‌కు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయిని రవి బర్మ స్వామి, గొడిశాల పాండు, శంకర్‌సింగ్ మల్లెబోయిన సత్యనారాయణ, సిద్ది రాములు, శ్రీపతి శ్రీహరి, నరసింహారెడ్డి, కుక్కడప్పు దయాసాగర్, బొడ్ల రవీంద్రనాథ్, ఉప్పుల అనిల్, వెంకన్న చెల్పూరు రవికుమార్, రంగు మధు, సిరిమల్లె సత్యనారాయణ, చెట్టు సదానందం, మడిపోజు ప్రకాష్, శ్రీకాంత్, వాగ్దేవి కాలేజ్ స్టూడెంట్, నాయకుడు అఖిల్‌లు పాల్గొన్నారు.

గద్దర్ మృతి విప్లవోద్యమానికి తీరని లోటు

నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్

ప్రజా కవి, గాయకుడు, బడుగు, బలహీనవర్గాల విప్లవ స్ఫూర్తి గద్దర్ మృతి విప్లవోద్యమానికి తీరని లోటని నగర మేయర్ గుండు సుధారాణి తెలిపారు. నిరంతరం సామాజిక న్యాయం కోసమే బతికారని ఆయన మరణం ఊహించనిదని, ప్రజల సమస్యలను తన వాణీతో తెలియచేసి బడుగు,బలహీన వర్గాల సమస్యలపై పోరాటం చేసిన వ్యక్తి గద్దర్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన కవిత్వం ముఖ్యపాత్ర పోషించిందని. తన పాటల ద్వారా ఎంతోమందిని గద్దర్ ప్రభావితం చేశారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మేయర్ ప్రగాఢ సానుభూతి తెలియచేశారు.

నేడు కలెక్టరేట్‌లో ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేసినట్లు వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి వినతులు అందజేసేందుకు వినతి దారులు వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రావద్దని తెలిపారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం వేడుకలు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాంనగర్, సుందరయ్య భవన్‌లో ఆదివారం స్నేహితుల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి మాట్లాడుతూ అన్ని సంబంధాల కన్నా స్నేహబంధం చాలా గొప్పదని, అందులో స్వేచ్ఛ, ప్రజాస్వామ్యతత్వం పరస్పర గౌరవ భావన వ్యక్తం అవుతుంది, తన సహచరుడు బాగుండాలని, ఎదగాలనే అభిలాష స్నేహంలో ఉంటుందని, అందుకే స్నేహమంటే అందరికీ ఇష్టంగా ఉంటుందని, ఒక వ్యక్తి తనను తాను పూర్తిగా తెరిచి నా పుస్తకం లాగా తనలోని కష్టసుఖాలను ఒక స్నేహితుడు దగ్గర చెప్పగలరని అది బలమైన, బలహీనమైన మంచి అయిన చెడయినా నిర్భయంగా స్నేహితుడితోనే పంచుకోగలుగుతామని, అందుకే స్నేహం అనే భావనకు ఎంతో విలువ ఏర్పడిందని, స్నేహంలో ప్రేమ ఉంటుందని బాధ్యత ఉంటుందని ఇచ్చిపుచ్చుకోవడం, సహనం, ఓదార్పు, సమ భావన, సమైక్యత అన్ని కలిసి ఉంటాయన్నారు. సమాజంలోని స్నేహం, సోదర భావాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మంద సుచందర్, సహాయ కార్యదర్శి ఓర్సు చిరంజీవి, యంగ్ ఉమెన్స్ కో కన్వీనర్ నాంపల్లి మౌనిక, డీవైఎఫ్ఐ నాయకులు పద్మాకర్, అరవింద్, చింటూ, రజినీకాంత్, బన్నీ ప్రవీణ్ కుమార్, సూరి, రాజ్‌కుమార్‌లు పాల్గొన్నారు.

జయశంకర్ సార్ సేవలు మరువలేనివి: ఏసీపీ



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేనివని పరకాల ఏసీపీ కిషోర్‌కుమార్ అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా ఆదివారం స్థానిక సీఐ రవిరాజు ఆధ్వర్యంలో సార్ స్వగ్రామంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఏసీపీ తో పాటు సీఐ రవి రాజు, ఎస్సైలు ప్రసాద్, రాజేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా జయశంకర్ సార్ అందించిన మహనీయ సేవలను ఏసీపీ కిషోర్ కుమార్ గుర్తుచేశారు. ఆయన చేసిన సేవలను భావితరాలు గుర్తించుకుంటాయన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ సార్ తుదిశ్వాస వరకు నిస్వార్థంగా పోరాడారన్నారు. యువత జయశంకర్ సార్‌ని ఆదర్శంగా తీసుకుని జీవితంలో ఎదగాలని ఏసీపీ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే పెద్ది జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నర్సంపేట

బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఆదివారం క్యాంప్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి సంబరాలు పంచుకున్నారు. రక్తదాన కార్యక్రమంలో వంద యూనిట్‌ల రక్తాన్ని పలువురు దానం చేశారు. ఈకార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది సుదర్శన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజనీకిషన్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, నాగెల్లి వెంకటనారాయణ గౌడ్, ఎన్ఆర్ఐ సెల్ శానబోయిన రాజ్ కుమార్, బీఆర్ఎస్ యూత్ పట్టణఅధ్యక్షులు రాయిడి దుశ్యంత్‌రెడ్డి, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, పార్టీ ప్రచార కార్యదర్శి, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, అంగన్ వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లా భారతీ, కౌన్సిలర్‌లు దార్ల రమాదేవి, బానాల ఇందిరా, గందె రజిత, చంద్రమౌళి తదితర నాయకులు పాల్గొన్నారు.

భార్యపై భర్త కుటుంబసభ్యుల హత్యాయత్నం

నవతెలంగాణ-వేలేరు



వేలేరు మండలంలోని గొల్ల కిష్టంపల్లి గ్రామానికి చెందిన బత్తుల ఉషారాణి (38)ని ఆమె భర్త బత్తుల సతీష్(42) కుటుం బసభ్యులతో కలిసి తీవ్రంగా కొట్టి బలవంతంగా విషం తాగించి హత్యాయత్నం చేసిన సంఘటన శుక్రవారం చోటు చేసుకున్నట్లు వేలేరు ఎస్సై హరిత తెలిపారు. ఎస్సై వివరాలు తెలుపుతూ బాధితు రాలి తండ్రి అల్లాడి రవీందర్ గ్రామం జనగామ, మండలం అక్కన్నపేట, జిల్లా సిద్ధిపేట ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఫిర్యాదుమేరకు కేసు వివరాలు వెల్లడిస్తూ బత్తుల ఉషారాణి, బత్తుల సతీష్‌ల వివాహం 7 సంవత్సరాల క్రితం జరిగిందన్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు బత్తుల చందన (6), బత్తుల అక్షర(4)లు ఉన్నారు. ఇద్దరు ఆడపిల్లలకు జన్మనిచ్చిన దగ్గర నుండి భర్త బత్తుల సతీష్‌తో పాటు తల్లి రామవ్వ, తండ్రి ముత్తయ్య, సోదరుడు రాజుతో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఇద్దరు ఆడపిల్లలు పుట్టిన కారణంగా అదనంగా మరో రూ.10లక్షలు కట్నం తేవాలని తరచూ వేధించేవారని మానసికంగా, శారీరకంగా హింసించేవారని, ఈవిషయమై తరచూ గ్రామ పెద్దల ముందు పంచాయతీ జరిగేది. ఈక్రమంలో ఆగస్టు 4న సుమారు 11.00 గంటల సమయంలో వారి వ్యవసాయ భూమిలో ఉషారాణిని భర్త, కుటుంబ సభ్యులు ఏడుగురు కలిసి తీవ్రంగా కొట్టి, దుర్భాషలాడారు. అనంతరం కూతురిని ఇంటికి తీసుకెళ్లి విషం పెట్టె మూత తీసి బలవంతంగా తాగించి మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో అతని అల్లుడు సతీష్ ఫోన్ చేసి తన కూతురు విషం తీసుకుందన్న విషయం తెలియజేసి ఆస్ప త్రికి తీసుకెళ్తున్నట్లు తెలిపాడన్నారు. వెంటనే బంధువులతో కలిసి వరంగల్ ఎం జీఎం ఆస్పత్రికి వెళ్లి ఏం జరిగిందని కూతురిని ఆరా తీయగా పై వ్యక్తులు కొట్టి బల వంతంగా విషం తాగించారని చెప్పిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రస్తు తం ఆమె ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతుందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేయడం

మజీద్ నిర్మాణానికి భూమి పూజ

నవతెలంగాణ-పర్వతగిరి



వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని వడ్లకొండ గ్రామంలో మజీలీస్ తహాఫుజె కత్మేను బువ్వత్ వరంగల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం నూతన మసీద్ నిర్మాణం కొరకు ముగ్గు పోసి భూమిపూజ చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా ట్రస్ట్ పెద్దలు హజరత్ మౌలానా సయ్యద్ ఆయుబ్ ఖాసీం, పర్వతగిరి జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్, మండల మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ అఫ్జల్, మండల మైనార్టీ నాయకులు గౌస్‌పాషాలు హాజరయ్యారు. గ్రామంలోని గ్రామపంచాయతీ పాలకవర్గం సహకారం, వివిధ పార్టీల పెద్దల సహకారంతో ఈకార్యక్రమం విజయవంతమైందని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ పంతంగి ఉప్పలయ్య, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొంపల్లి స్వామిరావు, మాజీ ఉపసర్పంచ్ వల్లందాసు వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు జుట్టుకొండ చిన్న నరసయ్య, మధుకర్, పట్టాపురం ఎల్లగౌడ్, గ్రామ మైనార్టీలు తదితరులు పాల్గొన్నారు.

వ్యాయామంతోనే ఆరోగ్యం

వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి



నవతెలంగాణ-శాయంపేట

ప్రతిరోజు వ్యాయామం చేయడంతోనే ఆరోగ్యవంతంగా జీవిస్తారని వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో రంగనాయక్ సాగర్ వద్ద ఆర్థిక శాఖామంత్రి తన్నీరు హరీష్‌రావు ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన హఫ్ మారథాన్ కార్యక్రమంలో వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సహకారంతో మంత్రి హరీష్‌రావు సిద్ధిపేటను అన్ని రంగాల్లో అభివృద్ధి చేశారన్నారు. నేటి ఆధునిక కాలంలో ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు గురవుతున్నారని, ప్రతిరోజు వ్యాయామం, పరుగు, నడక, సైక్లింగ్ చేయడానికి కొద్ది సమయం కేటాయించి ఆరోగ్యం పై దృష్టి సారించాలన్నారు. ఈహఫ్ మారథాన్ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానించిన మంత్రిహరీష్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

రూ.లక్ష 50 వేల ఎల్‌వోసీ చెక్కు అందజేత



ఎమ్మెల్యే చల్లాకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-నడికుడ

మండలంలోని ధర్మారం గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కాటిక నీలమ్మ కిడ్నీ వ్యాధితో బాధపడుతుండగా హైదరాబాదులోని నిమ్స్ లో ఆస్పత్రిలో వైద్యం కోసం పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సహకారంతో రూ.1లక్ష 50 వేల ఎల్‌ఓసిని గ్రామ సర్పంచ్ గోల్కొండ ఉమా భర్త జిల్లా ఓడీసీఎంఎస్ మాజీ వైస్‌చైర్మన్ గోల్కొండ సదానందం ఆధ్వర్యంలో అందజేశారు. ఈసందర్భంగా సదానందం మాట్లాడుతూ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డికి నీలమ్మ ఆరోగ్య పరిస్థితి తెలపడంతో ఆపదలో ఉన్నవారికి అండగా ఉన్నానని ధైర్యాన్నిస్తూ నిమ్స్‌లో నీలమ్మకు వైద్యం కోసం ముఖ్యమంత్రి నిధుల నుండి ఎల్‌ఓసి ఇప్పించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యేకు నీలమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ భాషిక తిరుపతి, వార్డు మెంబర్ పల్లె వెంకన్న, గౌడ సంఘం అధ్యక్షుడు పల్లె రామస్వామి, ఆకుల రాజమహేందర్, బాలసాని మల్లయ్య, బిజెపి గ్రామ అధ్యక్షుడు కుక్కిస రవి, కాటిక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారులకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-శాయంపేట

తెలంగాణ రాష్ట్ర సాధనలో పాల్గొన్న మలిదశ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి, నిధులు కేటాయించి ఆదుకోవాలని మలిదశ ఉద్యమకారుడు బలిజె నరసింహరాములు అన్నారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి శనివారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలకంగా పాల్గొని కేసులపాలైన మలిదశ ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం ఆదుకోవాలని సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లడంపై హర్షిస్తూ ఆదివారం మలిదశ ఉద్యమకారులు మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న దళిత బంధు, బీసీ బంధు, డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి, విద్య, వైద్యము, పిల్లలకు రిజర్వేషన్లు మలిదశ ఉద్యమకారులకు వర్తింపజేయాలన్నారు. జార్ఖండ్ రాష్ట్రం తరహాలో ఉద్యమకారులకు నెలకు రూ.25 వేల పెన్షన్ ఇవ్వాలని, నామినేటెడ్ పదవులు కల్పించాలని, ఎన్నికలలో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మలి దశ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు పొడిశెట్టి గణేష్, నాయకులు ఇమ్మడిశెట్టి రవీందర్, నాలికే సందీప్, రాము, పల్లె బోయిన సారయ్య, బుర్ర విజయ్, వెంకటేష్, రాజమహమ్మద్, రాము, రాజు, మదర్ సాబ్, కరుణాకర్, అశోక్, రమేష్, సంతోష్, రంజిత్, గోపిలు పాల్గొన్నారు.

పింగిళి కళాశాలలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు



నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

హనుమకొండ వడ్డేపల్లి పింగిళి ప్రభుత్వ మహిళా కళాశాలలో ఆదివారం జాతిపిత ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి వేడుకలను ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.చంద్రమౌళి అధ్యక్షతన ఘనంగా నిర్వహించినారు . ఈకార్యక్రమంలో ముందుగా ప్రిన్సిపాల్ ఆచార్య జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫెసర్ బి.చంద్రమౌళి మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధనకై తొలి ఉద్యమ దశ నుంచి తుది ఉద్యమ దశ వరకు అహర్నిశలు ఉద్యమించారన్నారు. జీవిత ఆశయం తెలంగాణ సాధన అని, దాని గురించి తన జీవితాన్ని తెలంగాణ ఉద్యమానికి ధారపోశాడని ఆయనన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రాజేశ్వరి మాట్లాడుతూ జయశంకర్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని ఆయన చెప్పిన విలువలను మనందరం పాటించాలన్నారు. తెలంగాణ రాష్ట్ర పీఎంయు ఇన్‌చార్జ్, నోడల్ అధికారి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు గొప్ప లక్ష్యాలను ఏర్పరచుకోవాలని ఆలక్ష్యాల సాధనకు కృషి చేయాలన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ వృక్షశాస్త్ర అధ్యాపకురాలు ప్రొఫెసర్ కె.శైలజ మాట్లాడుతూ ఆచార్య జయశంకర్ రచనలు తెలంగాణ ఉద్యమానికి ఎంతో స్ఫూర్తినిచ్చాయని, ఆయన ఆశయాలను ఉనికి పుచ్చుకొని నేటి యువతరం ముందుకు పోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి. సుహాసిని, పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ రామకృష్ణారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.పార్వతి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ రాజేశ్వరి, రాధిక టీ.మంగమ్మ అధ్యాపకులు విద్యార్థినిలు పాల్గొన్నారు.

రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



పబ్లిక్ అండ్ ప్రైవేటు ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

రవాణా రంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి డిమాండ్ చేశారు. ఆదివారం సంఘం ఆధ్వర్యంలో తోట శ్రీనివాస్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈకార్యక్రమంలో ఏఐఆర్టిడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి సమ్మెట రాజమౌళి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్ను ముకగా నిలిచే రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ రంగంలోకి ఎక్కువగా డిగ్రీలు, పీజీలు చేసి చదువుకున్న నిరుద్యోగులు గణనీయ సంఖ్యలో వస్తున్నారు. అప్పులు చేసి వాహనాలు కొని నడుపుతున్నారు.వెంటనే సంక్షేమ బోర్డుఏర్పాటు చేయాలని, వారి డిమాండ్ల సాధన కోసం ఈ నెల 8వ తారీఖునా కలెక్టర్ ఆఫీస్ ముందు జరిగే ధర్నాను కార్మికులందరూ జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విక్రమ్, ఆజాద్, పాషా, వెంకన్న, స్కైలాబ్, వీరన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ

నవతెలంగాణ-కొడకండ్ల

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లాలో నిర్వాసితులైన వందమంది పైగా వరద బాధితులకు బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు, దుప్పట్లు, చెద్దర్లు, టవల్స్, చీరలు, పాయింట్, షర్ట్స్ అందజేశారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రసన్నకుమార్ మాట్లాడుతూ కొడకండ్ల మండలంలోని దాతల సహకారంతో ప్రోగు చేసిన నిత్యవసరకులతో పాటు పలు రకాల సామాగ్రిని వరద బాధితులకు అందజేయడం జరిగిందన్నారు. దాతలు సహకరించినందుకు వారికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు నరేష్, శ్రీను, అశోక్, మమత, సతీష్, రవి, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధిపై రౌండ్ టేబుల్ సమావేశం



నవతెలంగాణ-చిన్నగూడూరు

డోర్నకల్ నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి చెందాలంటే ఏం చేయాలి అనే అంశంపై ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీమా నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలోని రామాలయం ఆవరణలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు భూపాల్ నాయక్ హాజరవుతుండగా ఎల్హెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు బోడ రమేష్, కార్యదర్శి సిద్దు నాయక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఎల్హెచ్పీఎస్ శ్రేణులు హాజరై కిషన్ పరివార్ సంస్థతో గిరిజన యువకులను మోసం చేస్తున్న దొంగ అంటూ భూపాల్ నాయక్ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. దాశరధి విగ్రహాలకు పూలమాలలు వేయకుండా అడ్డుకున్నారు. అతి కష్టం మీద విగ్రహాలకు పూలమాలలు వేసి రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు అవుతుండగా పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ గో బ్యాక్ గో బ్యాక్ అనడంతో భూపాల్ నాయక్ అక్కడ నుండి వెను తిరిగి వెళ్ళిపోయారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశం సజావుగా నడిచింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు గునిగంటి మోహన్ మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గంలో విద్యా, వైద్యం రంగాలపై పాలకవర్గాలు పూర్తిగా నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తుందన్నారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడారు. నూతనంగా ఏర్పాటు చేసిన మండలాల్లో మౌలిక సదుపాయాలు కల్పించక పోవడంతో డోర్నకల్ నియోజకవర్గం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందన్నారు. డోర్నకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్ మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గంలో రాజరిక పాలన నడుస్తుందని, దళితుల భూములు లాక్కొని డబల్ బెడ్ రూం ఇండ్లు నిర్మిస్తున్నారన్నారు. దాశరధి గ్రంథాలయ నిర్మాణం చేపట్టి గ్రంథాలయం ప్రారంభించాలని కోరారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా అధ్యక్షులు అబి నాయక్, సామెల్, రజియా, బిక్కునాయక్, సుధాకర్,కిరణ్, ప్రవీణ్, చాగంటి రమేష్ పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : కాంగ్రెస్



నవతెలంగాణ-కొడకండ్ల

రాష్ట్రంలో పలు గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వంతో పాటు పంచాయతీ శాఖ మంత్రి పూర్తిగా వైఫల్యం చెందారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ అన్నారు. ఆదివారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత 32 రోజులుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సమస్యలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం వారిపై అనేక కేసులు పెట్టడం అరెస్టు చేయడం లాంటి చేయడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా మంత్రి స్పందించి జీపీ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సోమ నరసయ్య, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బిక్షపతి, బీసీ సెల్ మండల పలుబుసు రమేష్, మండల యూత్ అధ్యక్షులు వంశీ, ఎన్ఎస్యుఐ నాయకులు హరగోపాల్, మహిళా అధ్యక్షురాలు శ్రీవర్ధ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి అసెంబ్లీ స్థానాన్ని రజకులకు కేటాయించాలి

జాతీయ అధ్యక్షుడు శ్రీనివాస్



నవతెలంగాణ-పాలకుర్తి

కాంగ్రెస్, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పాలకుర్తి అసెంబ్లీ స్థానాన్ని రజకులకు కేటాయించాలని రజక సంఘం జాతీయ అధ్యక్షుడు నడిమింటి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం జనగామ జిల్లా పాలకుర్తి మండలం కేంద్రంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కోలిపాక రాములు అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి రజక సంఘం జాతీయ అధ్యక్షుడునడిమింటి శ్రీనివాస్,జాతీయ ఉపాధ్యక్షులు ఉల్లెంగలయాదగిరి, రాష్ట్ర అధ్యక్షులు గోపి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రజకులకు 5 అసెంబ్లీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేసారు.లేని పక్షంలోఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాలను కలుపుకొని స్వతంత్ర అభ్యర్థులను బరిలో దింపి వారి గెలుపుకు కృషి చేస్తామన్నారు. ఈ సమావేశంలో రజక సంఘం నాయకులు చిట్యాల సంపత్, రజక సంఘం నాయకులు ఉల్లెంగల యాదగిరి (మైలారం), జిల్లా నాయకులు మిన్నలాపురం జలంధర్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ చిట్యాల రామచంద్రాన్ని రజక సంఘం నాయకులు పరామర్శించారు.

జీపీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని తీర్మానం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో ఆదివారం మండల పరిషత్ అధ్యక్షురాలు భావన్ల నాగజ్యోతి కృష్ణంరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో సమావేశంలో మండలంలోని 26 గ్రామాల సర్పంచులు గ్రామపంచాయతీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు సర్పంచులు తమకు రావలసిన పై సభలో చర్చించారు. గ్రామాలను అభివృద్ధి చేయడంలో భాగంగా తాము చేస్తున్న నిరంతర కృషికి ప్రభుత్వం నుండి రావలసిన అభివృద్ధిని విడుదల చేయడానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు గంగం సతీష్ రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు దూడల కనకయ్య, సర్పంచులు నరెడ్ల బాల్రెడ్డి, వడ్డేపల్లి మల్లారెడ్డి, వేముల వెంకట్ గౌడ్, ఖలీల్ బేగం, అధికారులు ఎంపీడీవో రఘురామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కృషి

రూ.50 వేల చెక్కు వితరణ చేసిన భూపాల్ నాయక్



నవతెలంగాణ-నర్సింహులపేట

నర్సింహులపేట మండల కేంద్రంలోని ఇంద్రకీలాద్రి పర్వతంపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయంగా ఆర్థిక సహాయం అందజేస్తానని డోర్నకల్ నియోజకవర్గ నాయకులు భూపాల్ నాయక్ అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ప్రధాన అర్చకులు నందనాచార్యులు ఆయనకు శాలువాతో సన్మానించి ఆశీర్వచనం చేశారు.స్వామివారి ఆలయ అభివృద్ధికి రూ. 50,000వేల రూపాయల చెక్కును చైర్మన్ బొల్లం రమేష్కు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రజల సేవ కొరకే వస్తున్నానని రాజకీయం కొరకు ఆశించి రావడంలేదన్నారు. నాయకులు వస్తున్నారు.. పోతున్నారు కానీ ఆలయ అభివృద్ధిని మరిచారని ఆయన గుర్తు చేశారు.ఇలాంటి ప్రముఖ దేవస్థానాన్ని టూరిజంలో భాగంగా అభివృద్ధి చేస్తే బాగుంటుందని ఆయన అన్నారు. ఆస్తులు సంపాదించడం కొరకు కాదని ప్రజల కోరిక మేరకే ప్రజాసేవ చేయడానికే వస్తున్నానని ఆయన అన్నారు. ఏ పార్టీ ఆదేశించినా డోర్నకల్లో పోటీకి సిద్ధమని తెలిపారు. ఆయన వెంట తట్టుపల్లి నాయకులు రంగారెడ్డి తదితరులు ఉన్నారు.

సీసీ రోడ్డుపనులు ప్రారంభించిన జెడ్పిటిసి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని సీతానగరం గ్రామపంచాయతీలో సిసి రోడ్డు పనులను జెడ్పిటిసి గూగులోత్ సుచిత్ర ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ గూడూరు మండల పరిధిలోని వివిధ గ్రామాలలో జెడ్పిటిసి సెక్టార్ స్టేట్ మ్యాచింగ్ ఫండ్స్ ద్వారా సుమారు 18 లక్షలతో సీసీ రోడ్ల అభివృద్ధి పనులను చేస్తున్నట్టు తెలిపారు. సీఎం కేసీఆర్ చొరవతో అన్ని గ్రామాలు అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని మన కోసం పరితపించే మన నాయకుని మళ్లీ గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీతానగరం సర్పంచ్ పూజరమేష్ నాయక్, భూపతిపేట ఎంపీటీసీ రమమన్మోహన్ రెడ్డి, వెంగంపేట సర్పంచ్ కట్ల భవానివిష్ణు, మండల నాయకులు ఆకుల రమేష్ గ్రామ అధ్యక్షులు భూక్య మంగీలాల్ నాయక్, ఉప సర్పంచ్ వెంకన్న వార్డ్ మెంబర్స్ కిరణ్, మమతా, తదితరులు పాల్గొన్నారు.



దౌర్భాగ్యపు ఎమ్మెల్యే ముత్తిరెడ్డి : ఎం.పి.కోమటిరెడ్డి

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జనగామ, చేర్యాలలాంటి చారిత్రాత్మకమైన ప్రాంతానికి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి లాంటి వ్యక్తి శాసన సభ్యులుగా ఉండడం ఈ ప్రాంత ప్రజల దౌర్భాగ్యమని భువనగిరి లోక్ సభ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్రెడ్డి అభిప్రాయపడ్డారు. స్థానిక రైల్వే స్టేషన్లో ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసేందుకు ఆదివారం జనగామకు వచ్చిన ఎం.పి. మాజీ శాసన సభ్యులు, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్రెడ్డి క్యాంపు కార్యాలయంలో పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులతో నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, పార్టీ స్థితిగతులపై కొద్దిసేపు ముచ్చటించారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా అందరం పని చేయాలని దిశానిర్దేశం చేశారు. తనకు ఎన్ని కష్టాలు ఎదురైనా ఎదుర్కొని కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నానని, వచ్చే ఎన్నికల్లో కార్యకర్తలందరు మొక్కవోని దీక్షతో ముందుకు సాగాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియమ్మ కళ్ళల్లో ఆనందం చూడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చెప్పారు. ఎన్నికలు సమీపిస్తున్నా కొద్ది ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల మీద ప్రేమ చూపిస్తూ మోసపు వాగ్దానాలతో మరోసారి మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్నాడని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు. బైరాన్పల్లి లాంటి పోరాటగడ్డ ఉన్న జనగామ శాసన సభ్యులుగా ముత్తిరెడ్డి ఉండడం అత్యంత బాధాకరమన్నారు. ఆయన సొంత కూతురే భూ కబ్జాకోర్ అని అన్ని విషయాలు బయటపెట్టిందంటే ఎమ్మెల్యే ఎలాంటి వ్యక్తో అనేది అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్రంలో జనగామ భారీ మెజార్టీతో గెలిచే స్థానమని కాంగ్రెస్ పార్టీ సర్వేలో తేలిందన్నారు. జనగామలో కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే అందరి లక్ష్యం కావాలన్నారు. పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలను, ఉద్యమకారులను సీఎం కేసిఆర్ ఘోరంగా మోసం చేశారని, ధనిక రాష్ట్రమైన తెలంగాణ కేసిఆర్ కుటుంబ ధన దాహానికి అప్పుల పాలైందన్నారు. బిఆర్ఎస్ నాయకులు చెప్పే మోసపూరితమైన మాటలను ప్రజలు నమ్మరని, వచ్చే ఎన్నికల్లో తగిన విధంగా బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మెన్ సత్యనారాయణరెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ కంచె రాములు, సేవాదల్ అధ్యక్షులు సుంకరి శ్రీనివాస్రెడ్డి, మాజీ జెడ్పీటిసి కొమ్ము నర్సింగరావు, గంగం నర్సింహారెడ్డి, బనుక శివరాజ్ యాదవ్, మోటె శ్రీనివాస్, దాసరి క్రాంతి, పెద్దపహాడ్ సర్పంచ్ శ్రీధర్రెడ్డి, సోషల్ మీడియా ఇంచార్జి పిట్టల సతీష్, నియోజకవర్గంలోని వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ మృతి పై సంతాపం

నవతెలంగాణ-బయ్యారం

ప్రజా యుద్ధనౌక, గాయకుడు, కవి కళాకారుడు, సాహితీవేత్త గద్దర్ మృతి పై సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల సబ్ డివిజనల్ కమిటీ విప్లవ జోహార్లు అర్పిస్తుందని మండల కార్యదర్శి నందగిరి వెంకటేశ్వర్లు తెలిపారు. వారి కుటుంబానికి బంధుమిత్రులకు ప్రగాఢ సంతాపాన్ని సానిభూతిని తెలియజేశారు.

గూడూరు : ప్రజా గాయకుడు గద్దర్ మరణ వార్త తీరా లోటు అన్ని ఎంసీపిఐయు పార్టీ మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి నూకల ఉపేందర్ అన్నారు. వారి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎం సిపిఐయు పార్టీ భావిస్తూ వారి మృతి పట్ల తీవ్ర సంతాపం తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఎంతోమంది విప్లవకారులను తయారు చేసిన బడుగుల భాస్వరం పాటల పోలికేక గుమ్మడి విట్టల్ రావు అలియాస్ గద్దర్ మరణం బాధాకరం తెలంగాణ,ఉద్యమానికి పాటలతో,బాటలు వేసి వేలాది ధూమ్ దాం కార్యక్రమాలలో తెలంగాణ ప్రజానీకాన్ని ఆలోచింపజేసిన గొప్ప వ్యక్తి కామ్రేడ్ గద్దర్ నేడు లేకపోవడం బాధాకరమన్నారు. ఆయన ఆశయ సాధన కోసం నిరంతరం కషి చేస్తామన్నారు

తొర్రూరు : గద్దర్ మృతి చెందడం తెలంగాణ ప్రజానీకానికి తీరని లోటని మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కాందాడి అచ్చిరెడ్డి అన్నారు.డివిజన్ కేంద్రంలో ఆయన గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని తనదైన శైలిలో మాట, పాటల రూపంలో యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని తెలంగాణ ఉద్యమం వైపు నడిపిన తెలంగాణ యోధుడు గద్దరని కొనియాడారు.పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా అంటూ పాట పాడి తెలంగాణ ప్రజల గుండెలో నిలిచిన మహానీయుడు గద్దర్ అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ల పెల్లి బిక్షం గౌడ్, దీకొండ శ్రీనివాస్ గౌడ్,ఎర్ర మల్లారెడ్డి, ములుకుంట్ల నర్సయ్య,గుండగాని వెంకన్న, బోలగాని శ్రీనివాస్, పోతరాజు యాకేందర్, అల్లం జ్ఞానేశ్వర్,వల్లపు రాములు,వెంకన్న, లింగన్ననందా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ వాగ్గేయకారుడు కవి గద్దర్కు సిపిఐ (ఎంఎల్) ప్రజాపంద మహబూబాబాద్ జిల్లా కమిటీ జోహార్లు అర్పిస్తుందని, ఆయన మృతి తీరని లోటు అని సిపిఐ (ఎంఎల్) ప్రజాబంథా మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపెల్లి రవి అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మరణించిన అయనకు జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. గద్దర్ విప్లవ ఉద్యమంలో ఆట - పాట ద్వారా ప్రజలను చైతన్యపరిచి దోపిడి, పీడిత, అణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడిన గద్దర్ మరణం బాధాకరమన్నారు. భూస్వామ్య వర్గాల అణిచివేతపై, కుల వివక్షత పై,ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో క్రియాశీలకంగా పనిచేశారన్నారు. పాలకవర్గ పార్టీలు ప్రజలను చీల్చి దోపిడిని కొనసాగిస్తున్నాయనారు. వాటికి వ్యతిరేకంగా కవులు, కళాకారులు తమ బాధ్యతను ప్రజల పక్షాన నిర్వహించి వారిని చైతన్యవంతం చేయాల్సిన అవసరం నేడు ఎంతో ఉందన్నారు. ఇలాంటి విపత్కర సమయాలలో ఎంతోకాలం విప్లవోద్యమంలో పనిచేసిన కళాకారుడు గద్దర్ మరణం తీరని లోటుగా సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా మహబూబాబాద్ జిల్లా కమిటీ భావిస్తుందని, గద్దర్కు జోహార్లు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రజాపంథా జిల్లా కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేస్తున్నాము అని ఆయన తెలిపారు.



సీపీఎం అధ్వర్యంలో ఘనంగా సత్తార్ మియా వర్థంతి

నవతెలంగాణ-గార్ల

అనునిత్యం బడుగు, బలహీన వర్గాలు, కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తూ సీపీఎం పార్టీ విస్తీర్ణకు సత్తార్ మియా చేసిన సేవలు మరువలేనివని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. మండలానికి చెందిన సీపీఎం సీనియర్ నాయకులు షేక్ సత్తార్ మియా 6వవర్ధంతిని స్థానిక మంగపతిరావు భవనంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తార్ మియా చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జి.వీరభద్రం అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో శ్రీనివాస్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ వర్గంలో సాధారణ కుటుంబంలో జన్మించిన సత్తార్ మియా ఈ ప్రాంతంలో గిరిజనులు, దళితులు, వ్యవసాయ కూలీలు,అణగారిన వర్గాల ప్రజలు, రైతుల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. సుందరయ్య జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని గ్రామీణ ప్రాంతాలకు రాత్రి సమయంలో సైకిల్ మీదనే వెళ్ళి శాఖ సమావేశాలు నిర్వహించి పార్టీ విధానాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకువెళ్ళారని చెప్పారు.ఏడ్ల బండ్ల సంఘం, హమాలీ కార్మిక సంఘాలను స్థాపించడంలో మండల సీనియర్ నాయకులు ఐతపు మంగపతిరావుతో కలిసి పార్టీ నిర్మాణానికి అంకుఠిత దీక్షతో పని చేశారని సత్తార్ మియా సేవలను కొనియాడారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస వరకూ ఎర్ర జెండాను నమ్ముకుని ఎనిమిది పదుల వయసులో కూడా పార్టీ సమావేశాలు, ర్యాలీలు,ప్రదర్శనలో మార్క్సిస్టు జెండాను భుజాల పై పెట్టుకొని అగ్రభాగాన నిలుస్తూ కార్యక్రమాలలో పాల్గొన్నారని అన్నారు. ఎంతో మంది కార్యకర్తలకు తన ఇంట్లో భోజనాలు పెడుతూ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుని ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని మండలంలో సీపీఎం పార్టీని నిర్మించారని అన్నారు. సత్తార్ మియా ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా, మండల నాయకులు బి.హరినాయక్, యం.గిరిప్రసాద్, ఎ.వీరాస్వామీ, ఎ.సత్యవతి, టి.రమా,ఎ.రామకృష్ణ,ఆర్. శ్రీనివాస్, నాగరాజు, సింగం వెంకటేశ్వర్లు,జి. శ్రీను, అశోక్, రామకృష్ణ,ఉప సర్పంచ్ కె.మహేశ్వరావు, సత్తార్ మియా కుమారుడు బాజీ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



గద్దర్ మృతికి సీపీఎం సంతాపం

అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందిన ప్రజా యుద్ధనౌక గద్దర్ మరణం ప్రజా ఉద్యమానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. గద్దర్ మృతి పట్ల సీపీఎం అధ్వర్యంలో స్థానిక మంగపతిరావు భవనంలో మౌనం పాటిస్తూ నివాళులు అర్పించారు. గద్దర్ కుటుంబ సభ్యులకు సంతాపాన్ని తెలిపారు.

ఎస్సైని కలిసిన హ్యూమన్ రైట్స్ నేతలు



నవతెలంగాణ-నరసింహులపేట (కొరివి)

కురవి మండల నూతన ఎస్సై గోపిని హ్యూమన్ రైట్స్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు గుగులోతు రమేష్, ఉపాధ్యక్షులు రవి కుమార్ బొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ దేశంలో ప్రతిరోజు ఏదో ఒక మూలన ఏదో ఒక అన్యాయం జరుగుతుందని దానిని అణిచి వేయడానికి మరోచోట జరగకుండా ఉండడానికిమహబూబాబాద్ జిల్లాలో హ్యూమన్ రైట్స్ కమిటీని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. కావున తమరు మాకు మీ సహాయ సహకతాలు అందించవలసిందిగా కోరుకుంటున్నామని చెప్పడం జరిగింది. తదనంతరం ఎస్సై మాట్లాడుతూ అన్యాయాలు జరిగిన ప్రాంతాలకు వెళ్లే వాటికి నేను సహకరిస్తానని హామీ ఇస్తూ ఎలాంటి విషయాలు ఉన్న మీరు మాకు సహకరించాలని, సత్యమేవ జయతే నినాదానికి ముందుకు తీసుకెళ్దాం అన్యాయాన్ని అరకట్టే దాంట్లో సహకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రెటరీ యువరాజ్, జిల్లా సభ్యులు గోపి, జీ.రమేష్, బి.వినోద్, శంకర్ పాల్గొన్నారు.

మానుకోటలో అమృత భారత్ ప్రారంభోత్సవ వేడుకలు

నవతెలంగాణ-మహబూబాబాద్

అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా 508 రైల్వేస్టేషన్ల పునరాభివృద్ధి శంకుస్థాపన కా ర్యక్రమంలో మహబూబాబాద్ రైల్వే స్టేషన్లో మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాం మోహన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రద్దీ దృష్ట్యా తగు మౌలిక సదు పాయాలు ఏర్పాటు చేయాలని వార్డు కౌన్సిలర్లతో కలిసి రైల్వే సీనియర్ డీఎం ఈకి వినతిపత్రం అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎండి ఫరీద్, మార్నేని వెంకన్న, మారినేని రఘు, చిట్యాల జనార్దన్, వెన్నం లాక్ష్మా రెడ్డి, సూర్ణపు సోమయ్య, అజయ్ సారథి, గద్దె రవి, బోనగిరి గోపిరత్నం గంగాధర్, దండె బోయిన వెంకన్న, పోతురాజు, విజయమ్మ సలీం, అంబాల శివ కుమార్, డౌలాగర్ శంకర్, పట్టణ ప్రముఖులు, అధికారులు పాల్గొన్నారు.

ఘనంగా స్నేహితుల దినోత్సవం



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదుర్ మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారి స్నేహితులతో కలిసి స్నేహితుల దినోత్సవం సందర్భంగా సందర్భంగా ఒకరినొకరు జీవితాంతం కలిసి ఉండాలని రక్షాబంధన్ పట్టుకునే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ మాట్లాడుతూ మండలంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరం కలిసికట్టుగా ఉండి ఐక్యమత్యంతో కలిసిమెలిసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ రాబోయే ఎన్నికలు మనమందరం మన నాయకుడు గెలిపించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లని ప్రవీణ్ రావు, కొప్పు శ్రీనివాస్, కనక మహేందర్, ఆశోద భాస్కర్, మడత, వెంకన్న, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ : కాంగ్రెస్

నవతెలంగాణ-పెద్దవంగర

మండల కేంద్రానికి చెందిన దీకొండ పరశురాములు (80) వృద్ధాప్యంతో ఆదివారం మతి చెందారు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ నాయకులు హనుమండ్ల ఝాన్సీ రెడ్డి బాధిత కుటుంబానికి రూ. 5 వేలు ఆర్థిక సహాయం ప్రకటించగా, ఆ మొత్తాన్ని ఆయన బాధిత కుటుంబానికి అందజేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ కార్యకర్తలు అధైర్య పడొద్దని కాంగ్రెస్ అన్ని విధాలు అండగా ఉంటుందన్నారు. ఝాన్సీ రెడ్డి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటుందన్నారు. కార్యక్రమంలో రెడ్డికుంట తండా సర్పంచ్ బానోత్ జగ్గా నాయక్, అనపురం శ్రీనివాస్, సీతారాంనాయక్, వేణు,సతీష్ రెడ్డి, రాంబాబు, అనపురం వెంకన్న, బొమ్మెర వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర విద్యా వైజ్ఞానిక తరగతులను...
జయప్రదం చేయండి : సంతోష్



నవతెలంగాణ-తొర్రూరు

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 12, 13, 14 తేదీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో జరుగు రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య సంతోష్ అన్నారు. ఆదివారం తొర్రూర్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం చేయటానికి, విద్యార్థులను సంఘటిత పరచటానికి, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యను అంగడి సర్కుగా మార్చిన విధానాలపై ప్రసంగాలు ఉంటాయని ఆయన తెలిపారు. నూతన జాతీయ విద్యా విధానం భారత రాజ్యాంగం ఇచ్చిన హక్కులను కాలరాస్తూ మతపరమైన భావాలను ప్రేరేపించేదిగా ఉందని దానిని రద్దు చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలకు సరిపడా బడ్జెట్ కేటాయించకుండా మాటలతో కాలం వెళ్లదీసిందని ఆరోపించారు. మూఢనమ్మకాలు వికత రూపాలలో విద్యార్థులపై, ప్రజలపై చూపుతున్న దుష్ప్రభావాలపై శాస్త్రీయ వివరణలు ఉంటాయన్నారు. విద్యార్థులలో సామాజిక స్పృహ, సామాజిక చైతన్యం, దేశభక్తి తగ్గుతున్న నేటి పరిస్థితుల్లో బాధ్యతాయుతమైన పిడిఎస్యు విద్యార్థులలో చైతన్యం తీసుకురావడానికి కషి చేస్తుందని అన్నారు. అందులో భాగంగా ఈనెల 12,13,14 తేదీలలో జరుగు రాష్ట్ర విద్య వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా కోశాధికారి ఎస్కే జావిద్, జిల్లా నాయకులు రాజేందర్, అరవింద్, సురేష్, వెంకట్, వీరన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతి గోశాల ఆధ్వర్యంలో ఆవులు పంపిణీ

నవతెలంగాణ-నరసింహుల పేట

మండలంలోని వస్రం తాండాలో లేగ దూడలు పంపిణీ కార్యక్రమంలో 10 మంది రైతులకు లేగ దూడలు పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ గోశాల రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ తెలంగాణలో వరంగల్, మహబూబాబాద్ జిల్లా అనేక చోట్ల ఆదివారం రైతులకు లేగ దూడలు పంపిణీ చేయడం జరిగింది. అనంతరం మహేష్ అగర్వాల్ మాట్లాడుతూ గోమయంతో తయారు చేసిన రాఖీలు వాడడం వలన వాటిలో ఉన్న సీడ్స్ గింజల అనేక పండ్ల మొక్కలు జామ వాతావరణం కాలుష్యాన్ని కాపాడే ఇతర గింజలతో ఆర్గానిక్లో తయారు చేయడం జరిగింది. ప్రజలందరూ సోదరీమణులందరూ ఈ రాఖీలు వాడి పర్యావరణం రక్షించే విధానంలో భాగ్య సములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సీతారాం, వార్డు మెంబర్ పఖిరా, గ్రామప్రజలు రైతులు గోశాల నిర్వాహకులు సుధాకర్ రైతులు పాల్గొన్నారు.

సేవ చేయడానికి వస్తున్న...

కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు భూపాల్ నాయక్



నవతెలంగాణ-చిన్నగూడూరు

యువతలో చైతన్యాన్ని కల్పించి ప్రజలకు సేవ చేయడానికి వస్తున్న అని కిసాన్ పరివార్ వ్యవస్థాపకులు సనావత్ భూపాల్ నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని రామాలయం వద్ద రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరై మాట్లాడారు. రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరవుతుండగా ఎల్ హెచ్ పి ఎస్ నకిలీ నాయకులు నన్ను అడ్డుకునే ప్రయత్నం చేశారు. నేను పిరికి వాడిని కాదు ఏది అనుకున్నానో అది చేసే తీరుతా చాలా మొండి వాడిని అన్నాడు. మనిషిగా పుట్టాం మనిషిగా పోవాలనే సిద్ధాంతాన్ని నమ్మిన వ్యక్తిని అని అన్నారు. డోర్నకల్ నియోజకవర్గంలోని సమస్యలను తెలుసుకొని నా వంతుగా పరిష్కరించే విధంగా పోతున్నా అని అన్నారు. ప్రజలు గుర్తిస్తేచాలన్నారు. శివాలయానికి రూ. 50 వేలు, గ్రంథాలయానికి రూ.50వేల రూపాయలు చెక్కులు అందజేశారు.కార్యక్రమంలో ఎల్హెచ్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమా నాయక్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను పరామర్శించిన చల్లా బ్రదర్స్



నవతెలంగాణ-గూడూరు

మండలంలోని బోల్లపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన హెచ్ వెంకటయ్య, ఇళ్ల కనకమ్మ ఇటీవల మరణించగా వారి కుటుంబాలను చల్లా బ్రదర్స్ గూడూరు పిఎసిఎస్ చైర్మన్ చల్ల లింగారెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త చల్ల శ్రీనివాస్ రెడ్డి ఆదివారం పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. మృతి పట్ల తీవ్ర ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారి వెంట స్థానిక గ్రామ సర్పంచ్ లావుడియా సునీత సురేష్, పిఎసిఎస్ డైరెక్టర్ అన్న వెంకన్న, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలి

మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు గౌడ్



నవతెలంగాణ-తొర్రూరు

గిరిజన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడం అవసరమని నోద హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఇజ్జగాని రాంబాబు గౌడ్ అన్నారు. తీజ్ పండుగను పురస్కరించుకొని నోద హాస్పిటల్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలోని దుబ్బ తండాలో ఆదివారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు గౌడ్ మాట్లాడుతూ గిరిజన యువతులు తమకు మంచి వరుడుకావాలని దైవాన్ని కోరుతూ భక్తి శ్రద్ధలతో పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని,పండుగ జరుపుకునే గిరిజన మహిళలకు చీరలు అందించడం ఆనందంగా ఉందన్నారు. గిరిజన పండుగలకు ప్రభుత్వం సెలవు ప్రకటించాలని, తీజ్, సీత్లా పండుగలను రాష్ట్ర పండుగలుగా గుర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ధరావత్ సునీత జైసింగ్, డాక్టర్ పద్మా రాథోడ్, డాక్టర్ విరించి, డాక్టర్ భగీరథ, డాక్టర్ ధరావత్ సురేందర్, డాక్టర్ మహేష్, బీఆర్ఎస్ యూత్ జిల్లా నాయకులు ప్రవీణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీటీసీ భర్తను పరామర్శించిన వైస్ ఎంపీపీ



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు మండల కేంద్ర ఎంపీటీసీ వెన్నాకుల వాణి భర్త అయినా బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాసులు ఇటీవల ద్విచక్ర వాహనం రోడ్డుపై పడడం వల్ల ఆయన చేయి విరగడంతో ఆయనను పరామర్శించినట్లు వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్ తెలిపారు. మండల కేంద్రంలో ఆయన స్వగృహానికి వెళ్లి పార్టీ కార్యకర్తలతో కలిసి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓ ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స చేయించుకుని ఇంటికి వచ్చిన సందర్భంగా ఆయన స్వగృహానికి వెళ్లి మరమర్శించి మనోధైర్యం నింపారు. తొందరగా కోలుకోవాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల ప్రచార కార్యదర్శి దాసరి ప్రకాష్, స్థానికులు వల్లపు నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి వేడుకలు









నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని శాయంపేట, పత్తిపాక, కాట్రపల్లి గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఆదివారం ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి వేడుకలను ఆయా గ్రామాల సర్పంచులు కందగట్ల రవి, చిట్టిరెడ్డి రాజిరెడ్డి, ఒంటేరు వనమ్మ వీరస్వామిలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, ఎంపిటిసి లు అజ్మీర ఉమ, రఘు సింగ్, ఉపసర్పంచ్ లు ధైనంపల్లి సుమన్, అజ్మీరా జోయ్, పంచాయతీ కార్యదర్శి మడికొండ రత్నాకర్, సీనియర్ నాయకులు జిన్నా ప్రతాప్, సేనారెడ్డిలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన విభాగం జిల్లా నాయకులు ఊదరి మహేష్, పెంబర్తి వినయ్ పాల్గొన్నారు. మండల పరిధిలోని 24 గ్రామపంచాయతీలలో, ప్రభుత్వ కార్యాలయాలలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.

నడికుడ: తెలంగాణ సిద్ధాంత కర్త, ఉద్యమ స్ఫూర్తి ప్రదాత స్వరాష్ట్ర సాధనలో అలుపెరగని యోధులు, తెలంగాణ భావజాల వ్యాప్తికోసం జీవితాన్ని త్యాగం చేసిన మహనీయులు ఆచార్య జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నడికూడ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నాయకులు, అధికారులు ప్రొఫెసర్ జయశంకర్ చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ మచ్చ అనసూర్య రవీందర్, వైస్ ఎంపీపీ చందా కుమారస్వామి, ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, నడికూడ ఎంపీటీసీ అప్పం చేరాలు, కౌకొండ ఎంపీటీసీ మేకల సతీష్ తదితరులు పాల్గొన్నారు

దామెర: దామెర మండలంలోని ముత్యాలపల్లి జంక్షన్ వద్ద గల ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు మండల బిఆర్ఎస్ నాయకులుఘనంగా నిర్వహించారు.. ఈకార్యక్రమంలో







ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ ఆలీ, మండల పార్టీ అధ్యక్షుడు గండు రామకృష్ణ, గోగుల సత్యనారాయణ రెడ్డి, దాడి రమేష్, రవీందర్, కిన్నెర రామస్వామి తదితర నాయకులు పాల్గొన్నారు.

ఐనవోలు:మండలంలోని ఉడుతగూడెం గ్రామంలో తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ తెలుగు, ఉర్దూ, హిందీ, ఇంగ్లీషు భాషల్లో మంచి ప్రావీణ్యం ఉన్న జయశంకర్ తెలంగాణ ఉద్యమానికే తన జీవితాన్ని అంకితం చేశారు. ఆదివారం జయశంకర్ జయంతి సందర్భంగా చిత్ర పటానికి ఘనంగా పూల మాలతో నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో ఉడుతగూడెం సర్పంచ్ బరిగెల ఆరోగ్యం గ్రామపార్టీ అధ్యక్షుడు టి.రాజేంద్రప్రసాద్, వార్డు మెంబర్ టి.ఆనందంలు పాల్గొన్నారు.

ఖానాపురం:మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు జయశంకర్ చిత్రపటానికి పూలమాలవేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఆరు దశాబ్దాల పాటు ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు ఆచార్య జయశంకర్ అని కొనియాడారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామసహాయం ఉమారాణి, ఉపేందర్‌రెడ్డి, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, పర్యవేక్షకులు వెంకటేశ్వర రెడ్డి, నాయకులు, కొలిశెట్టి పూర్ణచంద్రరావు, వెన్ను పూర్ణచందర్, గుగులోతు బాలు నాయక్, మూడు కిషన్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మట్టెవాడ:తెలంగాణ జాతి పితమహుడు డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ జన్మదిన వెడుకలు వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ వి.చంద్రశేఖర్ అధ్వర్యంలో ఆదివారం ఘనంగా జరుపుకోన్నారు. ఈసందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ తెలంగాణ సాధించుటకు సాధించిన తర్వాత జయశంకర్ చేసిన సూచనలను గుర్తుచేస్తూ పాటిస్తూ తెలంగాణ అభివృద్ధికి అందరు తోడ్పడాలని సూచించారు. ఈవేడుకలలో ఎం.జి.ఎం వివిధ విభాగాలకు చెందిన డాక్టర్లు నర్సింగ్ సిబ్బంది, సానిటేషన్ సెక్యూరిటి, పేషెంట్ కేర్, ఇతర సిబ్బందితో కలిసి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

ఆత్మకూరు: ఆత్మకూర్ మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో జయశంకర్ సార్ జయంతి వేడుకలు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఘనంగా జరుపుకున్నారు. జయశంకర్ జన్మస్థానం అక్కంపేట గ్రామంలో సార్ విగ్రహానికి జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కమలాపురం రమేష్ పూలమాల వేసి నివాళుర్పించారు. మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, కాంగ్రెస్ యూత్ రాష్ట్ర నాయకులు ముద్దం కృష్ణం రాజు, రేగుల రాజేష్, సర్పంచ్ కంచ రవికుమార్, డిపిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిలువేరు భిక్షపతి, వార్డు సభ్యులు రవి యాదవ్, ప్రసంగి, రాజు, యూత్ నాయకులు రఘు, పవన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్ సురేష్ కుమార్, ఆర్ఐ భూలక్ష్మి రెవెన్యూ సిబ్బంది నివాళులర్పించారు. ఆత్మకూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి మేడ యాదగిరి, వార్డు సభ్యులు తదితరులు నివాళులర్పించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు బాబుమియా చిరు ఆధ్వర్యంలో ఉద్యమకారులు తెలంగాణ సిద్ధాంతకర్త జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఉద్యమకారుల వాదాన్ని అసెంబ్లీలో వినిపించిన పెద్ది సుదర్శన్‌రెడ్డి, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు పాలా భిషేకం చేశారు. అనంతరం గ్రామపంచాయతీ కార్మికులకు సంఘీభావం తెలిపారు.

ప్రొఫెసర్ జయంతి వేడుకలు

ఆత్మకూర్:ప్రొఫెసర్ జయశంకర్ సార్ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సుపరిపాలన కొనసాగుతుందని ఎంపీపీ మార్క సుమలత, రైతుబంధు కోఆర్డినేటర్ ఎన్కతాళ్ల రవీందర్‌లు అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆదివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ ఆశించినట్లుగానే స్వయంపాలనలో తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందన్నారు. నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గ అభివద్దే ధ్యేయంగా పని చేస్తున్నాడన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వంగాల భగవాన్ రెడ్డి, కాంతాల కేశవరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు అర్షం వరుణ్ గాంధీ, జిల్లా నాయకులు మార్క రజినీకర్, కక్కెర్ల రాజు, గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్, రేవూరి ప్రవీణ్ రెడ్డి, పొగాకుల సంతోష్ గౌడ్,సీనియర్ నాయకులు కానుగంటి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-చెన్నరావుపేట

వైద్య ఆరోగ్య సేవలను నిరుపేదలైన ప్రజలు, కార్మికులు వినియోగించుకోవాలని సర్పంచ్ తప్పేట రమేష్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని లింగపురంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని సీఎస్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ గ్రామంలో లేబర్‌కార్డు కలిగిన ప్రజల ందరికి ఉచితంగా బిపి, షుగర్, ఈసీజీ, చెవి, కంటి విటమిన్ డి3, లివర్ ఫంక్షనింగ్ టెస్ట్, హెపటైటిస్ బీ,సీ తో పాటుగా 50 రకాల వైద్య పరీక్షలను 120 మందికి ఉచితంగా చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో డాక్టర్ మానస, డిఎం దయాకర్, డిసి సందీప్, సీసీ రమేష్, ల్యాబ్ టెక్నీషియన్స్ ప్రభాకర్, ప్రశాంత్, మధు, సౌజన్య, స్పందన, శ్రీనివాస్, అభిరామ్, రాం ప్రకాష్, గోపతి ఎల్లయ్య, అజ్మీర రాములు, బొ మ్మెర కుమారస్వామి, గోపతి దూడెలు, మిట్టపెల్లి స్వామి గ్రామస్తులు, మహిళలు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని దేవిలాల్ తండా లో ఇస్లావత్ సూర్య, పసుల నర్సమ్మలు మృతి చెందగా ఆదివారం స్థానిక సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు వారి మృతికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉపసర్పంచ్ రంగు జనార్థన్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రంగు కుమార్, వార్డు సభ్యులు గుగులోత్ వీరన్న, మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, బిఅర్ ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీకాంత్, గ్రామ ఉపాధ్యక్షులు ఇస్లావత్ హరీశ్, ఆర్‌టిసి దేవిలాల్, ఎల్లయ్య అర్షం కుమార్, ప్రభాకర్, యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్ తది తరులు ఉన్నారు.

కనువిందు చేసిన ఇంద్రధనస్సు



నవతెలంగాణ-కొత్తగూడ

మహబూబాబాద్ జిల్లా గంగారం మండలం బావురుగొండ సమీపంలో ఆకాశంలో ఏర్పడిన ఇంద్రధనస్సు కనువిందు చేస్తున్న దశ్యం ఆదివారం 'నవతెలంగాణ' కెమెరాకు చిక్కింది. ఏజెన్సీ మండలాల్లో గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తుండగా గత ఐదు రోజుల నుండి కాస్త వర్షం తగ్గి వెళుతురిచ్చింది. దింతో ఆకాశంలో ఏర్పడిన రంగురంగుల ఇంద్రధనుస్సు ప్రజలను ఆకట్టుకొంది. వాతావరణంలో ఏర్పడిన మార్పువల్ల ఆకాశంలో మబ్బులు కమ్ముకొని ఏజెన్సీ ప్రజలకు చల్లదనాన్ని పంచింది. అదే సమయంలో ఆకాశంలోని నలుపు తెలుపు మబ్బుల మధ్య ఏర్పడిన రంగురంగుల ఇంద్రధనస్సు చూపరులను కనువిందు చేసింది. ప్రకృతి ప్రేమికులు సైతం ఆ ఇంద్రధనస్సును చూసి తమ జీవిత ప్రయాణం రంగుల మయంగా ఉండాలని ముచ్చటించుకుంటడం విశేషం.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా : శ్రీనివాస్



నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటానని ఆ పార్టీ మండల సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలంలోని అవుతాపురం గ్రామానికి చెందిన వేముల సోమక్క(80) ఇటీవల మృతి చెందారు. ఆదివారం దశదినకర్మకు హాజరైన ఆయన బాధిత కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాసోజు సోమచారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి, సుధాకర్, బొమ్మెరబోయిన రవి, ప్రభాకర్, సోమయ్య రాజు, ఓరుగంటి శివ, హరీష్, వెంకటేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

మాకు మీ స్నేహ హస్తాన్ని అందించండి

జీపీ కార్మిక జేఏసీ



నవతెలంగాణ-కొత్తగూడ

గ్రామపంచాయతీ కార్మికులందరికీ మీ స్నేహ హస్తాన్ని అందించి అండగా నిలవాలని గ్రామపంచాయతీ కార్మిక జేఏసీ అధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న ప్రభుత్వాన్ని కోరారు.గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మె ఆదివారానికి 32వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఒకరికొకరు ఫ్రెండ్షిప్ డే బ్యాండ్స్ కట్టుకొని వినూత్నమైన రీతిలో రాష్ట్ర ప్రభుత్వానికి ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేం సమ్మె చేస్తూ 32 రోజులు గడిచినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం చర్చలకు పిలవకుండా కాలయాపన చేయడం సిగ్గుచేటన్నారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో జీవో నెంబర్ 51 రద్దుచేసి అన్ని కేటగిరిల సిబ్బందికి వేతనం పెంచి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని లేనియెడల మా ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది రమేష్, వేణు, శంకర్, సుమన్, బిక్షపతి, కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, మురళి, రమణయ్య, కిరణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు....

స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని అన్ని గ్రామాల్లో చిన్నారులు, యువత తమ తమ స్నేహితులకు ఫ్రెండ్షిప్ బ్యాండ్ కడుతూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. కొంత మంది యువకులు కేకులు కట్‌చేసి మనస్నేహం కలకాలం సంతోషంగా ఉండాలంటూ సంబరాలు జరుపుకున్నారు.

కార్యకర్త కుటుంబానికి బీజేపీ పరామర్శ



నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలోని నరగాపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త సుదగాని సోమన్న తండ్రి అనారోగ్యంతో మృతి చందగా ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామ్మోహన్ రావు ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేయడంతో పాటు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమన్న కుటుంబానికి బిజెపి పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పులిగిల్ల ఉపేందర్, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అధిక మాసం ప్రత్యేక పూజలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అధిక శ్రావణమాసం సందర్భంగా ఆర్యవైశ్య మహిళలు ఆదివారం లలితాదేవి అమ్మవారికి సహస్ర నామార్చన, వాసవి మాతకు వడిబియ్యం, కుంకుమ పూజతో పాటుగా 33వ్రతాల ప్రసాదాలు నైవేద్యంగా సమర్పించి, భక్తి శ్రద్దలతో పూజలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో బెల్దే కావ్య వెంకన్న, గన్ను సునీత, కళావతి, యాద జయశ్రీ, పార్శి జమున, రేవతి, పద్మ, కవిత, పాలకుర్తి రాధిక, రమాదేవి, సుకన్య, సంధ్య, ఉమా రాణి, కీర్తి, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

ఎంపీటీసీ మహమ్మద్ మసూద్

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల పరిషత్ ఆఫీస్ వద్ద గత 32 రోజులుగా గ్రామపంచాయతీ సిబ్బంది చేస్తున్న సమ్మెకు ఆలింపూర్ ఎంపీటీసీ మండల పరిషత్ ప్రతిపక్ష నేత మహమ్మద్ మసూద్ బచ్చన్నపేట ఎంపీటీసీలు నల్లగొని పుష్ప బాలకిషన్ గౌడ్, అల్వాల రాధా ఎల్లయ్యలు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మసూద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది అందర్నీ పర్మినెంట్ చేయాలని ఈరోజు జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో ఏకగ్రీవ తీర్మానం చేయించడం జరిగిందన్నారు పంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలి మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దు చేయాలి,కారోబార్ ,బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిగా నియమించాలి, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారూ వీరితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నల్లగొని బాలకిషన్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య లు పాల్గొన్నారు.

దేవాలయానికి కేబీఆర్ ఫౌండేషన్ ఆర్థిక సాయం



నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండల కేంద్రంలో రజక కులస్తుల దైవమైన చాకలి మడెల్లయ్య దేవాలయం నిర్మిస్తున్న క్రమంలో కెబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బీఆర్ఎస్ జిల్లానాయకుడు కొండి వెంకట్ రెడ్డి దేవాలయముకు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రైతు సమన్వయ కో ఆర్డి నేటర్ బొమ్మెన ఆంజనేయులు, మండల యూత్ అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, బచ్చన్నపేట ఉప సర్పంచ్ కొండ హరికృష్ణ, పట్టణ గ్రామ శాఖ అధ్యక్షుడు గందమల్ల నరేందర్, మండల నాయకులు ఎండి జావీద్, సందీప్, వార్డుమెంబర్ కరుణాకర్ రెడ్డి, పడిగల కరు ణాకర్ రెడ్డి, కర్రె వెంకటయ్య, తదితరులు నాయకులతో పాటు చాకలి సంగం కుల పెద్దమనుషులు, పెనుమెల్లి వెంకటయ్య, చెన్నయ్య శ్రీను, రమేష్, కిష్టయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

యువతకు ఉపాధితో మోసం...

నవతెలంగాణ - చిన్నగూడూరు

కిషన్ పరివార్ వ్యవస్థాపకులు సనావత్ భూపాల్ నాయక్ యువతకు ఉపాధి కల్పిస్తానంటు ఆధార్ కార్డుతో పాటు మూడు వేల రూపాయలు వసూళ్లకు పాల్పడుతున్నారని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోడ రమేష్, సిద్ధు నాయక్ ఆరోపించారు.ఆదివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూపాల్ నాయక్ మహబూబ్ నగర్ జిల్లా నివాసీవి నీకు సేవ చేసుకోవాలనుకుంటే మీ జిల్లాలో చేసుకో ఇక్కడి గిరిజన యువకులు చాలా తెలివైన వారు ఐఎఎస్, ఐపిఎస్ డాక్టర్లు ఉన్నత చదువులు చదువుతున్న గిరిజనులు ఇక్కడి వాళ్లు. నీకు చేతనైతే మీ జిల్లా యువకులకు ఉపాధి కల్పించు అంతేగాని ఇక్కడ ప్రజలను మాయమాటలతో బురిడిగొట్టి విధంగా చూస్తే ఎల్‌హెచ్‌పిఎస్ ద్వారా నిన్ను తరిమికొడతామని హెచ్చరించారు.

బాలవికాస సేవలు అభినందనీయం

వైస్ ఎంపీపీ దేవేందర్

నవతెలంగాణ-నర్సింహులపేట

బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని నర్సింహులపేట మండల వైస్ ఎంపీపీ దేవేందర్ అన్నారు. ఆదివారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.150 మందికి బీపీ,షుగర్ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా గుణాన్ని అలవర్చుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ లక్ష్మీనారాయణ,గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డొనికన రామన్న,ఉమా,ధనమ్మ,బాలవికాస మండల కోఆర్డినేటర్ కందునూరు సుకన్య, గుగ్గిళ్ళ స్వర్ణలత తదితరులు ఉన్నారు.



ఘనంగా జయశంకర్ జయంతి వేడుకలు















నవతెలంగాణ-మహబూబాబాద్

ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కని జాతిరత్నం ఆచార్య కొత్తపెల్లి జయశంకర్ సార్ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కొనియాడారు. మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఆదివారం తెలంగాణ సిద్ధాంతకర్త, తెలంగాణ జాతిపిత, ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపుడి నవీన్ రావు మాట్లాడుతూ ఆరు దశాబ్దాల తెలంగాణ ఉద్యమ చుక్కని, జాతిరత్నం ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ ఏర్పాటు లక్ష్యంగా స్వరాష్ట్ర సాధన కోసం నాలుగు తరాల నేతలతో కలిసి నడిచి, తెలంగాణ ప్రజల స్వరాష్ట్ర ఆకాంక్షను ప్రపంచానికి చాటిన మహాజ్ఞాని, తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి ప్రధాత జయశంకర్ సార్, తన చివరి శ్వాస వరకు పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక మండలి సభ్యులు నిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు లైబ్రేరియన్ జి.విజయేందర్, రుద్రారపు వీరేందర్, బి.భూలక్ష్మి, ఆర్ చేయాన్ విజ్ఞాన్, గుడె శ్రీనివాస్, విజయ్ అరుణ అశ్విని అనిత బాలాదేవి ధీరజ్ పాల్గొన్నారు.

మానుకోటలో...

తొలిమలి దశ తెలంగాణ ఉద్యమ పోరాట దిక్సూచి ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు మానుకోటలో ఆదివారం స్థానిక ఏకశిలా మోడల్ పాఠశాలలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పెందోట హరికిషన్ నేలకొండ నాగమనేశ్వర చారి, సిరికొండ హరికృష్ణ, మోత్కూరు శంకర్, గుగ్గిళ్ళ సతీష్, మామిళ్ళపల్లి వీరభద్ర చారి, కందుకూరి రమేష్, రాజేష్, మామిళ్ళపల్లి పూర్ణచందర్, కొమ్మూరు కేశవ హాజరయ్యారు.

తెలంగాణ జాతిపిత జయశంకర్ : అంజయ్య

తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం కోసం తొలి, మలి దశ ఉద్యమాలను నిర్మించిన ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ జాతిపిత అని కాంగ్రెస్ అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య అన్నారు. ఆదివారం మానుకోటలో జయశంకర్ సార్ జయంతి ఉత్సవాలు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ నియోజకవర్గ ఎల్‌డీఎం ఇంచార్జ్ బండి శ్రీనివాస్ గౌడ్, మహబూబాబాద్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వెన్నం లక్ష్మా రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ఎదళ్ళ యాదవ రెడ్డి, కౌన్సిలర్ భూక్య శ్రీను, నాయకులు బానోత్ ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ హెచ్ వెంకటేశ్వర్లు, నాయకులు నూనావత్ రమేష్, కత్తి స్వామి, నెగొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, బైరి అశోక్ గౌడ్, సతీష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు రియాజ్ అన్సారీ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వంశీ నాయక్, బుడిగె సతీష్ పాల్గొన్నారు.

నరసింహులపేట : ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా మండల కేంద్రంలో ఆదివారం బిఆర్ఎస్ మండల మాజీ యూత్ అధ్యక్షులు బండి రమేష్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్ : బంగారు తెలంగాణ సాధన లక్ష్యంగా జయశంకర్ కలలు కన్న సకల జనుల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ రాష్ట్రం కెసిఆర్ నాయకత్వంలో ముందుకు సాగుతుందని ప్రజా ప్రతినిధులు కొనియాడారు. మలిదశ ఉద్యమం మార్గదర్శి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా ఆదివారం నియోజక వర్గ కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా ఉంటారని అన్నారు. ఈకార్యక్రమంలో ప్రజాప్రతినిధుల అధికార ప్రతినిధి, ఎంపిటిసి గన్ను నర్సింహులు, ఎంపిటిసిలు గుర్రం రాజు, బెల్లపు వెంకటస్వామి, పీఏసీఎస్ డైరెక్టర్ తోట సత్యం, యూత్ నాయకులు గుండె మల్లేష్, మహిళా నాయకురాలు పావని, శేఖర్, అక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా బచ్చన్నపేట మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బచ్చన్నపేట బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బొడిగం చంద్రారెడ్డి ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

గార్ల : తెలంగాణ జాతి పిత, ప్రొఫెసర్ కె.జయశంకర్ సార్ జయంతి వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ అధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్సు స్టేషను సమీపములో ఉన్న జయశంకర్ సార్ విగ్రహానికి ఆ పార్టీ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్ చేతుల మీదుగా పూల మాలలు వేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిర్వహించిన పోరాటంలో జయశంకర్ సార్ చేసిన కృషి మరువలేని దని ఆరు దశాబ్దాల పాటు తెలంగాణ రాష్ట్ర అవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయులు జయశంకర్ సార్ అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు మీగడ శ్రీనివాస్, ఉత్తరయ్య,శ్రీనివాస్,రావూజీ, వి.వెంకటేశ్వర్లు, నరసింహ ఉన్నారు.

పెద్దవంగర : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలని ఎస్సై రాజు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో జయశంకర్ సార్ జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణ సంఘం మండల గౌరవ అధ్యక్షుడు బోగోజు భద్రయ్య చారి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నాయకులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన 1969 నుంచి నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో సుదర్ఘీ పోరాటంలో కీలకంగా నిలిచారన్నారు. జయశంకర్ సార్ కన్న కలలు సీఎం కేసీఆర్ తన పరిపాలనతో సాకారం చేస్తున్నాడని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా నడుస్తూ అన్ని వర్గాల సంక్షేమానికి, సకల జనుల అభ్యున్నతిని సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు మల్లికార్జున చారి, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ శ్రీరామ్ రాము, ముత్తినేని శ్రీనివాస్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు సంకెపల్లి రవీందర్ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చిలుక బిక్షపతి, విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు బోగోజు వేదాచారి, బోగోజు ఆచారి, దుర్సోజు రాజు కుమార్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపు కోవాలి

నవతెలంగాణ-గార్ల


ఈ నెల 9వ తేదిన అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని ఆదివాసీ గ్రామాలలో ఘనంగా జరుపుకోవాలని ఏఐటిఎఫ్ జాతీయ నాయకులు జి. సక్రు పిలుపునిచ్చారు.మండలంలోని చిన్న కిస్టాపురం గ్రామంలో ఆదివారం జరిగిన సదస్సులో ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే ఆదివాసి తెగల సంస్కృతి, సాంప్రదాయాలు, ఆచారాలను, అటవీ సంపదను భావితరాలకు అందించడానికి ఆదివాసీల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు.ఆదివాసీల పోరాటపటిమను చూసి ఐక్యరాజ్యసమితి ఆదివాసులకు ప్రత్యేక గుర్తింపును ఇస్తూ అంతర్జాతీయ ఆదివాసి దినోత్సవాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా నిర్వహిస్తూ ఆదివాసీ తెగల అభివృద్ధికి పాటుపడాలని ఆదేశించి నప్పటికీ పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. ఆదివాసి వ్యతిరేక సంరక్షణ బిల్లు 2023ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏజెన్సీ ప్రాంతాలలో సదస్సులు జరపాలని అఖిల భారత ట్రైబల్ ఫోరం పిలుపు ని ఇచ్చిందని దినిలో భాగంగ భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలో 9వ తేదీన నిర్వహించే సదస్సులలో గిరిజన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ నాయకులు కోరం శేషయ్య, నాగరత్నమ్మ,కౌసల్యా, రాజమ్మ, కోటేష్, రవి, చంద్రకళ, సుజాత, శేఖర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ఆశ్రమ పాఠశాల సందర్శించిన జెడ్పిటిసి

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని సీతానగరం గ్రామంలో ఉన్న గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాలను గూడూరు జెడ్పిటిసి గుగులోత్ సుచిత్ర ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా..? విద్యార్థులకు వండుతున్న వంటలను పరిశీలించారు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వంటశాల, హాస్టల్ పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ వార్డెన్‌ను సూచించారు. పదో తరగతి ఉత్తీర్ణతలో ర్యాంకులు సాధించిన విద్యార్థులను స్వయంగా నేనే బహుమతులు అందజేస్తానని విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతానగరం సర్పంచ్ పూజరమేష్ నాయక్,భూపతిపేట ఎంపీటీసీ రమమన్మోహన్ రెడ్డి, వెంగంపేట సర్పంచ్ కట్ల భవానివిష్ణు, మండల నాయకులు ఆకుల రమేష్ గ్రామ అధ్యక్షులు భూక్య మంగీలాల్ నాయక్, ఉప సర్పంచ్ వెంకన్న వార్డ్ మెంబర్స్ కిరణ్, మమతా, తదితరులు పాల్గొన్నారు

బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన వంగాపెద్ద బిక్షం మరణించగా వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు లింగన్న గౌడ్, వార్డు సభ్యులు రాయిపల్లి పద్మ నారాయణ గాదగాని బ్రహ్మానంద గౌడ్, నల్లమాస శ్రీను, గడీల బానోత్ హుస్సేన్, భానోత్ యాకు, పుప్పాల సుధాకర్, గండి సిద్దయ్య, మద్దెల సురేష్, గుండగాని వినయ్, తునికి రామన్న, బానోత్ వెంకన్న పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయాలను పాటించాలి : అదనపు కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను ప్రతి ఒక్కరు పాటించాలని అదనపు కలెక్టర్ ఎం.డేవిడ్ అన్నారు. ఆదివారం ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి అదనపు కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ 89వ జయంతి వేడుకలు పురష్కరించుకొని వారి యొక్క సేవలను కొనియాడారు. తెలంగాణా ఆవశ్యకతను ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి అని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరు తూచ తప్పకుండా పాటించాలని అన్నారు.ఈసమావేశంలో ఏవో వెంకటరమణ, తాసిల్దార్ అనురాధ బాయి, అనురాధ, సుమతి తదితర కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా తొర్రూర్ ఎఎంసి వైస్ చైర్మన్ జన్మదిన వేడుకలు


నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని నాగారం గ్రామానికి చెందిన తొర్రర్ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ కసరబోయిన విజయ్ యాదవ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆ పార్టీ మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ గుగులోతు బిక్కు నాయక్ యాదవ సంఘం మండల అధ్యక్షుడు బోలు లింగమూర్తి తెలిపారు. మండల కేంద్రంలో ఆయన జన్మదిన పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని పేదలకు పండ్లను పంచే కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కసరబోయిన విజయ్ యాదవ్ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సహకారంతో పాటు మొదటగా పిఎసిఎస్ డైరెక్టర్‌గా, చిరునాగారం గ్రామానికి సర్పంచ్‌గా గెలిచి గ్రామాన్ని అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షుడు జెల్లా ఉపేందర్, హెచ్ అశ్విన్, హరి ప్రసాద్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

కరెంటు ట్రాన్స్ఫారాలు రహదారికిదూరంగా ఉండాలని నిబంధనలున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదు. ట్రాన్స్ఫారం చుట్టూ కంచె కూడా ఏర్పాటు చేయలేదు. వివరాల్లోకి వెళితే మండలంలోని గూడూరు గ్రామంలో చింతల్ బస్టాండు వద్ద గృహ అవసరాల కొరకు వేసిన ఎల్‌టి లైన్ పోలుకే ట్రాన్స్ఫారం అమర్చారు. అదే ఎల్టిలైన్ పోలుకు ట్రాన్స్ఫారానికి అవసరమైన మేలైన్ తీగలను లాగారు. ఇట్టి ట్రాన్స్ఫారం కొరకు ప్రత్యేకంగా మేన్‌లైన్ బస్టాండ్ నుంచి తీసుకొని వచ్చారు. నాటిన ప్రతిపోలు కూడా బీటీ రోడ్డుకు మూడు అడుగుల దూరంలో మాత్రమే ఉన్నది. దీని కారణంగా హరితహారంలో నాటిన చెట్లని నరకవలసి వస్తున్నది. ఇప్పటికే గత మూడేళ్ల కింద హరితహారం కింద నాటిన మొక్కలన్ని నరికేశారు. వేల రూపాయలు ఖర్చుపెట్టి హరితహారంలో నాటిన మొక్కలు నరికేయడం వల్ల వేల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందనిప్రజలు వాపోతున్నారు. చింతల్ బస్టాండ్ వద్ద వేసిన ట్రాన్స్ఫారం మూడు అడుగుల ఎత్తులోనే రోడ్డు పక్కనే ఏర్పాటు చేశారు.నిత్యం అనేక వాహనాలతో రద్దీగా ఉండేస్టేషన్ఘన్పూర్, పాలకుర్తి ప్రధాన రహదారికి ఆనుకొని ఉండడం వల్ల గత కొద్ది కాలం క్రితం కారు ప్రమాద సంఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. ట్రాన్స్ఫారం వేసినప్పుడు రోడ్డుకు దూరంలో సిమెంటు గద్దె



నిర్మించి పైకి నిర్మాణం చేయవలసిన విషయాన్ని అధికారులు నిర్లక్ష్యంతో వ్యవహరించారని ప్రయాణికులు తెలుపుతున్నారు.మెయిన్ లైనుకు 9 మీటర్ల కరెంటు పోలు వేయాల్సి ఉండగా ఏడు మీటర్ల ఎత్తు ఉన్న ఎల్‌టి లైన్‌కు మెయిన్లైన్ వైరు లాగడం వల్ల ఎప్పుడైనా ప్రమాదకర సంఘటనలు జరిగే అవకాశం ఉందని, ఇప్పటికైనా అట్టి ట్రాన్స్ఫారం తొలగించి దూరంలో ఎత్తైన ప్రదేశంలో నిర్మాణం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారుల నిర్లక్ష్యం వల్లనే : బెల్లి సంపత్, సీపీఎం గ్రామ కార్యదర్శి, గూడూరు



అధికారుల నిర్లక్ష్యం వల్లనే రోడ్డుపై ట్రాన్స్ఫారం ఏర్పాటు చేశారు. ట్రాన్స్ఫారం చుట్టూ చెట్లు ఉండడంతో రాత్రిపూట చీకటిగా ఉండటంవల్ల వచ్చే వాహనదారులకు ట్రాన్స్ఫారం కనిపించకుండా ఉంది. దీంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి.

ట్రాన్స్ఫారం రోడ్డుకు దూరంలో వేయాలి గుగ్గిళ్ళ కొమురయ్య, రైతు, గూడూరు



ట్రాన్స్ఫారం రోడ్డుకు ఆనుకొని ఉండడంవల్ల రాత్రి పూట ప్రమాద సంఘట నలునెలకొంటున్నాయి. ట్రాన్స్ఫారంకు సరఫరా జరిగే మేన్ లైన్‌కు అదనపు ఎత్తైన కరెంటు పోలు వేయాలి. రోడ్డు పైననే కరెంటు పోల్లు నాటడం వల్ల రోడ్డుపై నాటిన మొక్కలు కాస్త పెరిగే సరికి కొట్టవలసి వస్తుంది. ఇప్పుడున్న ఎల్‌టిలైన్‌కు మెయిల్ లైన్ వైరు వైర్లు లాగడం వల్ల గాలి దుమారానికి బరువుతో పోలు కూలి పోయే అవకాశం ఉంది.

ఆధునీకరణ పనులకు శంకుస్థాపన చేసిన ఎం.పి.

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్

ఆజాదిక అమృత్ మహెూత్సవ్ పథకంలో భాగంగా స్థానిక రైల్వే స్టేషన్‌లో చేపట్టనున్న ఆధునీకరణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ఆదివారం భువనగిరి లోక్ సభ సభ్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు. దేశంలోని 208 రైల్వే స్టేషన్‌లలో చేపట్టే ఆ పనులను ప్రధాన మంత్రి నరేంద్ర మోది ఢిల్లీ నుండి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎం.పి. వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ అమృత్ మహెూత్సవ్‌లో భాగంగా 3 సంవత్సరాల క్రితం లోక్ సభ సభ్యునిగా తాను రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌కు జనగామ రైల్వే స్టేషన్‌లో అవసరమైన మౌళిక సదుపాయాల కల్పన గురించి వినతిపత్రం అందజేశానని చెప్పారు. రాయగిరి వరకు ఎంఎంటిఎస్ మంజూరైందని తెలిపారు. జనగామ వరకు ఎంఎంటిఎస్ పొడిగించేం దుకు కృషి చేస్తానని చెప్పారు. రూ.24 కోట్ల 50 లక్షలతో జనగామ స్టేషన్ రూపురేఖలే మారిపోతాయన్నారు. రైల్వే స్టేషన్ ఆవరణంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తల ప్రోటోకాల్ రభస...

కాగా కేంద్ర ప్రభుత్వ నిధులతో చేపడుతున్న కార్యక్రమం అయినందున తమకు కూడా పాల్గొనే అవకాశం కల్పించాలని బిజెపి జిల్లా అధ్యక్షులు దశమంతా రెడ్డి, మాజీ జిల్లా అధ్యక్షులు కేవిఎల్ఎస్ రెడ్డిల ఆధ్వర్యంలో కార్యకర్తలు రావడంతో కొది సేపు రెండు పార్టీల కార్యకర్తల, నాయకల మధ్య ప్రోటోకాల్‌పై రభస చోటు చేసుకుంది. స్థానిక కౌన్సిలర్ హరీశ్చంద్ర గుప్త కూడా బిజెపి చెందిన వారే కావడం విశేషం. పోలీసులు ఇరువర్గాలకు నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది. అంతకు ముందు ఎం.పి,.కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తన అనుచరగణంతో స్థానిక ఆర్టీసి చౌరస్తాలోనిన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో పిసిసి సభ్యులు, మాజీ శాసన సభ్యులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్‌లు ఎర్రమల్ల సుధాకర్, మేమళ్ళ సత్యనారాయణరెడ్డి, మాజీ వైస్ చైర్మెన్ కంచ రాములు, పిసిసి డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, పట్టణ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, మేడె శ్రీనివాస్, దాసరి క్రాంతి, పార్టీ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్ పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాయుద్ధనౌక గద్దర్ మరణం పట్ల మందకృష్ణ నివాళి

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, హైదారాబాద్‌లో జరిగే విశ్వరూప మహాసభ విజయవంతానికై మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజలంతా అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. డివిజన్ కేంద్రంలో మండల ఇంచార్జీ బొట్ల మహేష్ అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన నియోజక వర్గ సన్నాహక సభ ముఖ్య అతిథిగా హాజరైనారు. మొదటగా ప్రజాయుద్ధనౌక గద్దర్ అకాల మరణం పట్ల నివాళి అర్పించారు. అనంతరం మందక్రిష్ణ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు చట్టబద్ధత మాదిగల, ఉపకులాలకు సన్నద్ధం చేసే విధంగా భారీ యెత్తున మాదిగల విశ్వరూపం సభను నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వంపై ఎన్నికల వేళ ఒత్తిడి తెస్తే, రాబోయే వందల తరాల భవిష్యత్తుకు ఉపయోగకరమన్నారు. ఇప్పటికీ 273 సభగా నేటితో నిర్వహించినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ మొదలు కాకముందే తాడో పేడో తేల్చుకుందమన్నారు.ఎజెండా మోస్తున్న ఆ లీడర్ బాగుపడ్డరని, ఎమ్మార్పీ 29 యేండ్ల ఉద్యమ చరిత కల్గిందని, ఎన్నో అవమానాలు, ఇబ్బందులు ఎదుర్కొని పోరాడుతున్న కారణం నాజాతి బాగు పడుతుందని ఆకాంక్ష అన్నారు. ప్రధాని మోడీ జూలై నెలలో వరంగల్ పర్యటనలో భాగంగా తాను కలిశానని, బీజేపి నాయకులు కిషన్ రెడ్డి సమక్షంలోనే నేను వర్గీకరణ చేస్తాను.. నువ్వు కూడా హార్డ్ వర్క్ చేయాలని చెప్పారన్నారు. వర్గీకరణ బిల్లు పెడితే బీజేపిని గెలిపిస్తామని, లేదంటే ఓడిస్తామని హెచ్చరించారు. మాదిగ దండోరాతో చైతన్యమే చేయకపోతే మాదిగ రాజకీయంగా మేలు జరిగిందన్నారు. మాదిగ దండోరాకు శక్తినిచ్చి దన్నుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఇంచార్జీ మడిపల్లి శ్యాం, జిల్లా కో కన్వీనర్ విజయ్, జిల్లా కన్వీనర్ పైసా రాజ శేఖర్, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు కొయ్యడ మల్లేష్, బొడ్డు దయాకర్, నలిమెల నాగరాజు, గాదె శ్రీధర్, మండల కో ఇన్చార్జి గోవింద్ అశోక్ ఆరూరి శ్రీనివాస్,గుర్రంనవీన్,రమేష్,కుమార్ పాల్గొన్నారు.

పాల్కూరికి సోమన-బమ్మెర పోతనల చరిత ఘనమైనది

నవతెలంగాణ-పాలకుర్తి

పాల్కురికి సోమనాథుడు, బమ్మెర పోతన మాత్యుడి చరిత్రలు ఘనమైనవని వారు నడయాడిన నేలను సందర్శించడం గొప్ప అనుభూతి కలిగిందని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్, ప్రముఖ సాహితీ వేత్త లింగపల్లి రామచంద్రలు అన్నారు. ఆదివారం జనగామ మంత్రి క్యాంపు కార్యాలయంలో సాహితీ సాహితీ స్నేహయాత్ర-2 మాట్లాడారు. అనంతరం "భోజరాయలు" పుస్తకాన్ని ఆవిష్కరించారు.ఈ సమావేశంలో ప్రముఖ కవులు బొద్దుల లక్ష్మయ్య, మచ్చ హరిదాసు, అన్నవరం దేవేందర్,నవనీత రావు, పెనుగొండ బసవేశ్వర్, లింగంపల్లి రామచంద్రం, స్తంభం కాడి గంగాధర్ , సోమనాథ కళా పీఠం బాధ్యులు రాపోలు సత్యనారాయణ, పోతన సాహిత్య కళావేదిక బాధ్యులు భుజెందర్, పట్టభద్రుల రచయితల సంఘం బాధ్యులు వెంకన్న, దేవరుప్పుల గ్రామం నుండి అంకం సోమయ్య బృందం, గూడూరు గ్రామానికి చెందిన పోతన చైతన్య వేదిక, వాసూపోవే సాహిత్య వేదిక తరపున వేముల శ్రీ వేమన, ధర్డేపల్లి గ్రామం నుండి గోపాలకృష్ణ, చరిత్ర పరిశోధకుడు జనగాంకు చెందిన రెడ్డి రత్నాకర్ రెడ్డి నిర్వాహకులను సన్మానించారు.ఈ సాహితీ యాత్రలో ప్రముఖ కవులు పిఎస్ రవీంద్ర, తోట నిర్మల రాణి, పెనుగొండ సరసిజ, తిరునగరి వకుళ వాసు,రామానుజం సుజాత, ఏలేశ్వరం వెంకటేశ్వర్లు, వైరాగ్యం ప్రభాకర్,కూకట్ల తిరుపతి, విలాసాగరం రవీందర్, వాసాల వరప్రసాద్, గజేందర్ రెడ్డి, అడువాల సుజాత, నీలగిరి అనిత, విజయశ్రీ ప్రముఖ రచయిత లింగంపల్లి రామచంద్ర, ధర్మకర్త కోడూరి నరసింహారెడ్డి, సోమనాథ కళాపీఠం అధ్యక్షులు రాపోలు సత్యనారాయణ, వీరమనేని వెంకటేశ్వర్ రావు, గూడూరు లెనిన్, మార్గం సాయి సందీప్ తేజ, గజ్జి సంతోష్, యతిపతి శ్రీకాంత్, పరిశోధకుడు రత్నాకర్ రెడ్డి, కేజికే శక్తి,వేముల శ్రీ సాయి చరణ్, తెలంగాణ పట్టభద్ర రచయితల సంఘం అధ్యక్షులు జిలుకర వెంకన్న, పోతన సాహిత్య కళా వేదిక మాన్యపు బుజేందర్, 200 మంది ఉమ్మడి కరీంనగర్ కవులు పాల్గొన్నారు.

సలాం పోలీస్ బాస్...





ధైర్యంగా అడుగేసి వరద బాధితులకు అండగా నిలిచి వరదల్లోనూ వారధిగా పనిచేసిన ఎస్పీ గౌస్ ఆలం

నవతెలంగాణ - ములుగు

ధైర్యంగా అడుగేసి వరుద బాధితులకు వరదల్లోనూ వారధిగా పనిచేసిన ఎస్పీ గౌష్ ఆలం అండగా నిలువగా సహాయం పొందిన ప్రజలు పోలీస్ బాస్ కు సలాం చేస్తున్నారు. భారీ వర్షాలు ములుగు జిల్లాను అతలా కుతలం చేశాయి. ఏడాదిలో కూరవాల్సిన వర్షం ఒక్క రోజులో కురవడంతో జిల్లాలోని ఏటూరునాగారం మండలం నందు కొండాయి, మల్యాల,దొడ్ల, అల్లం వారి ఘనపురం, ఎక్కేల,బుటారం, గుర్రాల బావి,తాడ్వాయి మండలంలోని ఊరట్టం, మేడారం, ప్రాజెక్టునగర్ కన్నెపల్లి, నార్లాపూర్ గ్రామాలు నీట మునిగి ప్రజలు నిరాశ్రయులయ్యారు. జనజీవనం స్తంభించి వరద బాధితులను ఆదుకోవడంలో జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఆదర్శంగా నిలిచారు.

82 మంది పర్యాటకులను కాపాడడంలో...

ఓ వైపు జోరు వానలు,పొంగి పొర్లుతున్న వాగులు వంకలు,జలపాతాలు సందర్శనకు అనుమతి లేదు అని తెలియజేసిన పట్టించుకోని కొందరు యువకులు జిల్లాలోని వెంకటాపూరం (నూగూరు)సమీపంలో ఉన్న ముత్యందార జలపాతాన్ని సందర్శించడానికి వచ్చిన 82 మంది వాగు పొంగడంతో బయటపడే దారి లేక కారడివిలో చిక్కుకు న్నారు. విషయం తెలుసుకున్న ఎస్పి దారి పొడవునా వాగు వంకలు పొంగి రహదార్లు తెగిపోయిన ఎన్ని అవా0తరాలు ఎదురైనా సంఘటన స్థలానికి చేరుకొని, రాత్రికి రాత్రి రంగంలోకి దిగి జిల్లా లో తాను 30 మందితో స్వయంగా ఏర్పాటు చేసుకున్న పోలీస్ విపత్తు రక్షణ బందాన్ని వెంటనే రంగంలోకి దింపి గాలింపు చర్యలు చేపట్టారు. జోరున కురు స్తున్న వాన, ఉరుములు మెరుపులు, దిక్కుతోచని స్థితిలో సహాయం కోసం ఎదురుచూస్తున్న సందర్శకులు, బ్రతికి బయట పడతామా అనే సందేహం, జిల్లా ఎస్పీ గౌష్ ఆలం "మిమ్మల్ని కాపాడుతాం" అని ఇచ్చిన మాట గుండెనిండా ధైర్యం నింపుకొని రక్షణ బందం కోసం ఎదురుచూపులు, అప్పటికే అర్ధరాత్రి 3.00 గంటలు అవుతుండగా,బయటకు రావడంలో భాగంగా కొత్త దార్లు వెతుకుంటూ 30 నిమిషాలు నడవగా అడవి లో కొద్దీ దూరంలో చీకట్లో టార్చ్ లైట్ వెలుగులు, ఎదురుగా ఎస్పి కనిపించారు. అప్పటికే వాన, చలి, ఆకలి తో బాధపడుతున్న సందర్శకులకు ఎస్పి ఆహారం, బిస్కెట్స్ , మంచినీరు అందించి వారి గమ్య స్థానాలకు సురక్షితంగా పంపించారు.





కొండాయి ప్రజలకు అన్నీ తానై..

భారీ వర్షాలు కురవడంతో కొండాయికి చెందిన కుటుంబం ప్రాణాలు కాపాడుకోవడానికి కొండయి నుండి మల్యాల వైపు వాగు దాటే సమయంలో దురదష్టవశాత్తు వరదలో 8 మంది కొట్టుకపోవడంతో మత్యువాత పడ్డారు. వాగు ప్రవాహానికి చాలా దూరం కొట్టుకుపోయి మరణించిన శవాలను కడసారి చూపు అయిన వారి కుటంబాలకు దక్కాలని నిర్ణయించుకున్న ఎస్పీగౌస్ ఆలం రక్షక దళం తన వెంట లేకున్నా ఎటువంటి మంది మార్బలం లేకుండా స్వయంగా ఒక్కడే గ్రామంలోని కొందరిని వెంటపెట్టుకొని మూడు గంటల పాటు కాలు కదలని బురదలో నిర్వి రామంగా మూడు కిలోమీటర్ల పరిధిలోని కుంటలు, పొలా లు, పొదలు, చెరువు గట్లు లాంటి ప్రదేశాలలో అన్వేషించి గుర్తించి శవాలను వారి కుటుంబాలకు అప్పగించారు. అంతటితో ఆగక కొండాయి ప్రజలకు ఆహారం మంచినీరు అందించే దిశగా ఉన్నత అధికారులు ప్రభుత్వంతో మాట్లాడి రవాణా స్తంభించినందున హెలికాప్టర్ ద్వారా వారికీ అందించారు.ఎస్పీ చొరవకు గ్రామ ప్రజలు చేతులెత్తి నమస్కరించారు.

గర్భిణులను గుర్తించి ఇబ్బందులు తలెత్తకుండా..

జులై 27 నుండి కురిసిన వర్షాలకు జంపన్న వాగు ఉదతంగా ప్రవహిస్తుండటంతో ఎలిశెట్టిపల్లి, కొండాయి, మేడారం తదితర ప్రాంత గ్రామాలలో 8 మంది గర్భిణులను గుర్తించి వారికి ఇబ్బందులు తలెత్తకుండా వైద్య సదుపాయం కోసం స్వయంగా చొరవ తీసుకొని బోట్స్ ద్వారా తరలించి అంబులెన్సు రప్పించి ఆస్పత్రికి తరలించారు. అదేవిధంగా గుండె సమస్య, కలుషిత నీరు త్రాగడం వలన గొంతు సమస్య,ఫిడ్స్ వంటి అనారోగ్య సమస్యతో ఉన్న 80 మందిని ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తుగా వాగు దాటించి ఆస్పత్రికి తరలించారు.

డిడిఆర్ఫ్ రెస్క్యూ ఆపరేషన్ సక్సెస్

ములుగు జిల్లా కు వర్షా ప్రభావం ఎక్కువగా ఉన్న ప్రాంతంలో ఉన్నందున గమనించిన జిల్లా ఎస్పీ గౌష్ ఆలం వరదలలో తక్షణ సహాయం కోసం ములుగు జిల్లాకు సొంత రెస్క్యూ ఉండాలి ఒక్క ప్రాణం కూడా పోకూడదనే ఉద్దేశంతో చురుకైన 30 మంది (2 రిజర్వుడ్ సబ్ ఇన్స్పెక్టర్ లచే)పోలీస్ లను ఎన్నుకొని అన్ని రకాల విపత్తులను ఎదుర్కొనేలా నిపుణులతో శిక్షణ ఇప్పించారు.

జిల్లాలో అనుకోని రీతిలో ఒకే రోజులో భారీ వర్షపాతం నమోదు కావడంతో కొండాయి, మల్యాల,మేడారం, ఎలిశెట్టిపల్లి గ్రామాలు నీట మునిగి ప్రజలు వరదలో కొట్టుకపోగా ప్రాణాలకు సైతం తెగించి ఎన్డిఆర్ఎఫ్ బందంతో కలిసి 53 మంది ప్రాణాలను రక్షించారు. వరద రక్షణ చర్యల్లో తనదంటూ ఓ ముద్ర వేసుకున్న జిల్లా పోలీస్ బాస్ కు ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు మీ సేవలు అమోహం అంటూ సలాం చేస్తున్నారు.

పోలీస్ కానిస్టేబుల్ భర్తీకి మినహాయింపు ఇవ్వాలి

మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



పోలీస్ కానిస్టేబుల్ నియామకాలకు మినహాయింపు ఇవ్వాలని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదివారం అసెంబ్లీలో మాట్లాడారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఎస్ఎస్పి సంబంధించి మెరిట్ ఆధారంగా భర్తీ చేయాలని ప్రధానంగా కానిస్టేబుల్ పోస్ట్ చేయాలని, జివోఎంఎస్ 46 నుండి టిఎస్ఎస్ పి పోలీస్ కానిస్టేబుల్ అనేకమంది గ్రామీణ ప్రాంతం నుంచి నిరుద్యోగ యువకులు ప్రభుత్వం చూడాలని అన్నారు. ఎందుకంటే జిఓ 46లో ప్రకారం చేస్తే చాలామంది గ్రామీణ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువకులకు అన్యాయం జరిగే ప్రమాదం ఉందని అన్నారు. వెంటనే దష్టిలో పెట్టుకొని మినాయించాలని కోరారు.పంచాయతీ రాజ్ డిపార్ట్మెంట్‌కు సంబంధించి మండల జిల్లా మహిళా సమైక్యకు సం బంధించిన ఉద్యోగులు అకౌంట్లు గాని ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. దాదాపు 1542 మంది ఉద్యోగులను ప్రధానంగా మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా వారు అనేక సందర్భాల్లో ప్రతి ప్రతి ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు. వారి గురించి వారి సంక్షేమం గురించి ఆలోచన చేయాలని కోరారు. కారుణ్య నియామకాలు సంబంధించి మీరు మొత్తం 178 మంది ఉన్నారని, వీటి గురించి కూడా వారి ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలన్నారు. దళితుల ఉపాధి కోసం 2011- 12-13లో రెండు లక్షల వరకు సబ్సిడీ రుణాలు ఇచ్చారని, కొన్ని ఆర్థిక పరిస్థితుల వల్ల వారు కట్టలేకపోయారని అన్నారు. నిజంగానే ఆర్థికప రమైన ఇబ్బందుల్లో ఉంటే నిత్యవసర పెరుగుదల వల్ల గాని సబ్సిడీ అమౌంట్ ఆర్థిక ఇబ్బందులతో కట్టలేక పోయినందున రుణమాఫి చేయాలని డిమాండ్ చేశారు.

అనుమతి పత్రాలు తప్పకుండా ఉండాలి

ఎస్సై మచ్చ సాంబమూర్తి

నవతెలంగాణ-గణపురం

వాహన అధికారులకు అనుమతి పత్రాలు తప్పకుండా ఉండాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ కు మండల కేంద్రం లోని జీప్ ఆటో వాహన దారులతో సమావేశమయ్యారు ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ రోడ్డు భద్రత పై అవగాహనా కలిపించారు. వాహనదారులు ప్రయాణికుల పట్ల మర్యాద కలిగి ఉండాలని కోరారు. వాహనాలను నిర్దత వేగం లో నడపాలన్నారు డ్రైవర్ లకు డ్రైవింగ్ లైసెన్స్ వాహన ఇన్సూరెన్స్ తోపాటు సరిఅయిన అనుమతి పత్రాలు కలిగి ఉండాలని తెలిపారు మండల పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేపడతామని తెలిపారు

బిడ్డకు తల్లిపాలే అమృతం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోనిరాపల్లి కోట ఎడపల్లి అంగన్వాడి కేంద్రంలో సిడిపిఓ రాధిక ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవాలు ఆదివారం నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్లు మాట్లాడుతూ తల్లిపాల విశిష్టతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అన్నారు. అమ్మపాలు అమతం, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దో హదపడతాయని అన్నారు. ప్రకతి సిద్ధంగా లభించే పా లు బిడ్డకు ఎంతో మేలు చేస్తాయని తల్లి పాల ల్లో వివిధ రకాల పోషకాలుంటాయని అవి శిశువు పెరుగుదలకు ఉపకరిస్తాయని అన్నారు. బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాగించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సర్పంచులురాజక్క సమ్మయ్య కుమ్మరి మల్లయ్యఉప సర్పంచ్లు శ్రీశైలం శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్లుశ్రీదేవి జ్యోతి, గర్భిణీలు, ఆయాలతో పాటు ఆశ లు పాల్గొన్నారు

ఘనంగా స్నేహితుల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-గణపురం



గణపురం మండలంలో స్నేహితుల దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు .స్నేహితుల దినోత్సవం సందర్భంగా ఎస్సై మచ్చ సాంబ మూర్తి కి పోలీస్ స్టేషన్ లో బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్ ఫ్రెండ్ షిప్ బ్యాండ్ కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, నాయకులు మోరె ప్రేమ్ సాగర్,గుర్రం కుమార్ తదితరులు పాల్గొన్నారు



ఆపదలో తోటి మిత్రుల సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట

గత నెలలో కురిసిన అకాల వర్షాల కారణంగా 26 న వచ్చిన వరదలలో నష్టపోయిన మిత్రుల కుటుంబాలకు 2002-03లో పదవ తరగతి పూర్తి చేసిన తోటి మిత్రులు ఆదివారం చేయూతనందించారు. అందులో భాగంగా లాకావత్ నిర్మల(బిక్య)కుటుంబానికి 20000 రూపాయలు అలాగే వరదలలో నష్టపోయిన మరొకరు క్యాస మమత కుటుంబానికి 10000 రూపాయలు ఆర్థిక సాహయం చేశారు. ఆపదలో ఉన్న మిత్రులను స్నేహితుల దినోత్సవ సందర్భంగా పదవ తరగతి బ్యాచ్ మిత్రులకు అందరూ కలిసి కొంత సాయం చేశారు. ఒక మిత్రుడికి ఆపద వస్తే మరొక మిత్రుడు ఆదుకునే పద్ధతిలో ఉండాలి. అలా ఉంటున్నమనీ 2022 పసర పూర్వ విద్యార్థుల సమ్మేళనం మా మా స్కూల్ విద్యార్థులలో స్నేహాన్ని మరింత పెంపొందించిందినీ క్లాస్మేట్స్ తెలిపారు.ఈ కార్యక్రమంలో బిరెడ్డి సాంబశివ, ఎల్లబోయిన్ శ్రీను,గొంది రాజేష్,సి.హెచ్ భారతి, మశిక తేజస్వివోలాద్ర ప్రవీన్, దేవరపెల్లి సతీష్, బద్దం విజయ్, జిట్టబోయిన రమేష్, కొల్లు మల్లికార్జున్, దిలీప్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరమర్శ

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం గంగారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మతి చెందిన బండం బాపు రెడ్డి కుటుంబాన్ని బిజెపి కాటారం మండల నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు సరుకులు అందించిన జీఎస్సార్

నవతెలంగాణ-చిట్యాల

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ముంపు ప్రాంత బాధితులకు నిత్యావసర సరుకులను అందించి తాను అండగా ఉంటానని భరోసా కల్పించిన భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ గండ్ర సత్యనారాయణ రావు ఆదివారం మండలంలోని నైన్ పాక - చైన్పాక గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి పర్యటించి ధ్వంసమైన రోడ్డును పరిశీలించి, వరద బాధి తులకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారీ వర్షాల వరదలతో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం రూ.2 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో వరద ముంపుతో నీట మునిగిన ఇళ్ళ ను పరిశీలించారు అనంతరం వరద ముంపుతో సర్వం కోల్పోయిన బాధితులకు జీఎస్సార్ చేతుల మీదుగా నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలో వరదలతో నష్టపోయిన ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలా అండగా ఉంటుందని అన్నారు. వరదలతో సర్వం కోల్పోయిన గ్రామ ప్రజలకు సింగరేణి, జెన్కో సేవ్ నిధులు, విపత్తు నిధులతో అభివద్ధి చేయాలని ప్రభుత్వానికి జీఎస్సార్ సూచన చేశారు. గ్రామస్తులకు తక్షణ సాయం కింద వెంటనే ఒక్కో కుటుంబానికి రూ.50 వేలు, మతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.25 లక్షలు ఇవ్వాలని జీఎస్సార్ డిమాండ్ చేశారు. వరదలతో దెబ్బతిన్న పంట పొలాల రైతులకు ఒక్కో ఎకరానికి రూ.2 లక్షల సాయం ప్రకటించాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ గూట్ల తిరుపతి, గణపురం మండల ఎంపీపీ కావటి రజిత - రవీందర్, వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్, మండల ముఖ్య నాయకులు కంకణాల శంకర్, పొల్సాని కరుణాకర్, అలుగువెల్లి రమణా రెడ్డి, అలుగువెల్లి వెంకట్ రెడ్డి, మంత మనోహర్, దారకొండ నాగరాజు, కంచర్ల కుమార్ పాల్గొన్నారు.

వరద బాధితులకు ఓసి త్రీ అధికారులు ఉద్యోగుల ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గణపురం



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ములుగు జిల్లాలోని మేడారం సమీపంలో గల కొండాయి ఇతర గ్రామాలు వరద తాకిడికి పూర్తిగా దెబ్బతిన్న వారికి ఆపన్న హస్తం అందించాలని సదుద్దేశంతో గణపురం మండలంలో గల కేటీకే ఓసి త్రీ అధికారులు ఉద్యోగులు తమ వంతు సాయంగా సుమారుగా 4 లక్షల రూపాయలు విరాళంగా సేకరించి ఆదివారం అందించారు. అక్కడి 250 బాధిత కుటుంబాలకి బట్టలు, వంట సామాను, సబ్బులు మరియు ఇతర నిత్యవసర వస్తువులను ఆదివారం ఏటూరు నాగారం పోలీసుల సహకారంతో పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సూపర్‌వైజర్లు మజ్దూర్లు పాల్గొన్నారు

నిత్యావసర సరుకుల పంపిణీ

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని మల్లారం,చిన్నతూండ్ల గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల ఇండ్లలోకి నీరు చేరి వరదల్లో నష్టపోయిన బాధిత కుటుంబాలకు బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం బాధితులకు మల్లారం లో 60, చిన్నతూండ్లలో 40 కుటుంబాలకు బియ్యం, పప్పులు, నూనె తదతర నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు ప్రభుత్వం వరద బాధితులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని ఇప్పటికైనా తక్షణమే వరద బాధితులను ఆదుకుని నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు గంగాధరి సమ్మయ్య, నాయకులు దేనవేన దేవేందర్, సంపత్ రావు, లింగన్నపేట అశోక్, పులిగంటి రాజమల్లు, రాఖేష్. అంబాల శేషు, పద్మ పాల్గొన్నారు.

వరద బాధితులకు అన్నదానం

నవతెలంగాణ-టేకుమట్ల

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని కుందన పెల్లి గ్రామానికి చెందిన వరద బాధితులకు ఆదివారం బిఎస్పి పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి పొన్నం బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరదలకు నష్టపోయిన బాధితులకు బీఎస్పీ పార్టీ అండగా ఉంటుందని ఎవరు అధైర్య ఆయన అన్నారు. బాధి తులకు భరోసా కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, పేద ప్రజలపై కనికరం లేని ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా మహిళా కన్వీనర్ కోయల స్వప్న, మండల అధ్యక్షుడు సంఘీ రవి, మండల కో కన్వీనర్ మాడుగుల వెంకట్, మాడగోని వెంకటేష్. తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి పరామర్శ

నవతెలంగాణ- మహాదేవపూర్

మండల పరిధిలోని కుదురుపల్లి గ్రామానికి చెందిన సళ్ళం రాజా పోచం, గోగుల మల్లయ్య లు మరణించగా ఇటీవల మరణించగా ఆదివారం మహాదేవ పూర్ మాజీ జెడ్పీటీసీ, పిఎసిఎస్ చైర్మన్ చల్ల తిరుపతి రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది. కుదురుపల్లీ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు .



వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన మాజీ మార్కెట్ చైర్మన్ డాక్టర్ ప్రహ్లాద్

నవతెలంగాణ - ములుగు

వెంకటాపూర్ మండలం బూరుగుపేట గ్రామ సమీపంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మారేడు గొండ చెరువుకు గండ్లు పడి వరద ప్రవాహానికి లోనై భూర్కా పేట గ్రామంలో సుమారు 120 కుటుంబాలకు ఎనలేని నష్టం వాటిల్లింది. ఈ సందర్భంగా ములుగు మాజీ మంత్రి చందులాల్ తనయుడు, మాజీ మార్కెట్ చైర్మన్ డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ ఆ ప్రాంతాలలో పర్యటించి వారిని ఓదార్చి వారికి జరిగిన నష్టం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి తమ వంతు సహాయకంగా మరణించిన వారి కుటుంబాలకు 10,000 రూపాయలు, వరద ఉధృతికి జలమయం అయిన కుటుంబాలకు దుస్తులను పంపిణీ చేశారు. వరదల బీభత్సానికి నిరాశ్రయులైన కుటుంబాల పరిస్థితిని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి వరద తాకిడికి శిథిలమైన ఇండ్లను విస్తృత స్థాయిలో పర్యటించి వారికి కూడా లక్ష్మి పథకం ద్వారా ఇండ్లు మంజూరయ్యేలా కృషి చేస్తానని అన్నారు.సమీప గ్రామమైన మల్లయ్య పల్లి గ్రామంలో సైతం పర్యటించి అక్కడ సైతం వర్షం వలన వచ్చిన వరద తాకిడికి లోనైన కుటుంబాలను కలసి వారితో మాట్లాడి వారికి కలిగిన అసౌకర్యాలను పంచుకొని నిత్యవసర సరుకులను దుస్తులను అందజేసి వారికి నేనున్నా అనేభరోసానుకల్పించారు. ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ జడ్పిటిసి గై రుద్రమదేవి అశోక్, ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య, ములుగు ఎంపీపీ గండ్రకోట సుధీర్ శ్రీదేవి, డిసిసిబి డైరెక్టర్ మాడుగుల రమేష్, ఉమ్మడి జయశంకర్ జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు కూరెళ్ళ రామాచారి, సీనియర్ నాయకుల కుటుంబరావు, స్థానిక ఎంపీటీసీ కందారపు మధుకర్, ఉప సర్పంచ్ దిలీప్, మల్లయ్య పల్లి సర్పంచ్ జగురాం, సీనియర్ నాయకులు అబ్బు గోపాల్ రెడ్డి, చంటి భద్రయ్య, ఉమ్మడి సాంబయ్య, సర్పంచ్ గట్టు కుమారస్వామి, వెంకటాపూర్ సోషల్ మీడియా కన్వీనర్ మునిగంటి నరేంద్ర చారి, ఆత్మ డైరెక్టర్ రాజు, కర్ర రవీందర్, గండ్ర ప్రవీణ్ రావు, మాజీ ఎంపిటిసి రమణయ్య, సర్పంచ్ సామర్ల మొగిలి, బారాస పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



తాటిపత్రులు, చెద్దర్లు పంపిణీ

నవతెలంగాణ-మహాదేవపూర్

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ భూపాలపల్లి సొసైటీ చైర్మన్ కమిటీ సభ్యుల సొసైటీ చైర్మన్ మరియు సొసైటీ సభ్యుల ఆదేశాల మేరకు సొసైటీ సభ్యుడు అడప సమ్మయ్యగారి ఆద్వర్యంలో ఆదివారం కాళేశ్వర గోదావరి ముప్పు ప్రాంతాల ప్రజలకు తాటిపత్రి మరియు చెద్దరులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ రేవెల్లి మమత టెంపుల్ డైరెక్టర్ కామిడీ రాంరెడ్డి బీఆర్ఎస్ నాయకులు రేవెళ్ళి నాగరాజు మరియు గందేసిరి మధుసూధన్ కాంగ్రెస్ నాయకులు గందేసిరి సత్యనారాయణ, బీజెపి మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ , వార్డు సభ్యులు సురేష్ సత్యనారాయణ ,నబీ స్థానికులు శ్రీనివాస్ ,వెంకటస్వామి ,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు



వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ

నవతెలంగాణ-గోవిందరావుపేట

ఇటీవల వరదల వల్ల దెబ్బతిన్న ప్రాజెక్టు నగర్ గ్రామంలోని వరద బాధితులకు ఆదివారం పలువురు మహిళా సమాఖ్య సిసిలు, సీఏఓలు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. వరద బాధితులు అయినటువంటి ప్రజలకు ఆహారం కు సంబంధించి ఇంటి అవసరాన్ని నిమిత్తం నిత్యవసర వస్తువులు మరియు కొన్ని బట్టలు ప్రాజెక్టునగర్ గ్రామంలో పంచడం జరిగింది ములుగు అబ్బాపూర్ నుండి సిసి జోహార్ మరియు వివోఏలు కలిసి ఇట్టి ఆర్థిక సహాయం సహాయం చేయడం జరిగింది. వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ చేసిన వారిని సర్పంచ్ సనప సమ్మయ్య అభినందించారు. మన మండలం నుండి సిసి శ్యాంసుందర్, రమేష్, నాగమణి, సరస్వతి, వరలక్ష్మి పాల్గొన్నారు.

ఆగస్టు 10లోపు గృహలక్ష్మి కింద లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోవాలి

బీఆర్ఎస మండల అధ్యక్షులు సుబ్బుల సమయ్య

నవతెలంగాణ - ములుగు(కన్నాయిగూడెం)

ఆగస్టు 10, తారీకు లోపు గహలక్ష్మి, పథకం కింద లబ్ధి కోసం దరఖాస్తు చేసుకోవాలని భారత రాష్ట్ర సమితి, పార్టీ మండల అధ్యక్షులు సుబ్బుల సమ్మయ్య తెలిపారు. మండల కేంద్రంలో ఆయన ఆదివారం మాట్లాడుతూ గహలక్ష్మి పథకం అమలుకు సంబంధించి ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని, ములుగు జిల్లాలో ఉన్న ములుగు అసెంబ్లీ నియోజకవర్గానికి 2590, ఇండ్లు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన మండలాలకు 1200, ఇండ్లను, జిల్లాకు మొత్తం 3790, గహలక్ష్మి ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. జిల్లాలో గహలక్ష్మి పథకం కోసం వచ్చిన దరఖాస్తుల ప్రభుత్వం జాబితా తయారు చేస్తుందని గహలక్ష్మి పథకం లబ్ధి కోసం అవసరమైన వారు తమ దరఖాస్తులను ఆగస్టు 10 తారీఖు లోగా మండల కార్యాలయాల్లో, జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక గహలక్ష్మి కౌంటర్లలో సమర్పించాలని అయన అన్నారు. ఆగస్టు 10,వ తారీఖు వరకు వచ్చిన దరఖాస్తుల జాబితా రూపొందించి జిల్లాల్లో ప్రత్యేక బందాలు ఏర్పాటు చేసి క్షేత్రస్థాయి విచారణ చేపడతారని, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఆహార భద్రత కార్డు ఉన్నవారికి, సొంత ఇండ్లు లేని వారికి, ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 59 కింద లబ్ధి పొందని వారిని అర్హులుగా ఎంపిక చేయడం జరుగుతుందని, ఆగస్టు 20,వ, తారీకు వరకు క్షేత్రస్థాయి విచారణ పూర్తి చేసి, ఆగస్టు 25, తారీకు నాటికి జిల్లాకు కేటాయించిన గహలక్ష్మి పథకం కింద లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని అయన అన్నారు, గహలక్ష్మి కింద లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల మేరకు పూర్తి పారదర్శకంగా జరుగుతుందని, ఎటువంటి మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని, గహలక్ష్మి ఇండ్ల కోసం ఎవరైనా డబ్బులు అడిగితే మాకు ఫిర్యాదు చేయాలని, మండల తహసిల్దార్ కార్యాలయంలో, జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్లో ఆగస్టు 10లోపు అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు సమర్పించాలని సుబ్బుల సమ్మయ్య, ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



దళిత సంఘాల ఆధ్వర్యంలో గద్దర్‌కు నివాళి

నవతెలంగాణ-మహాదేవపూర్

మండల కేంద్రంలో గద్దర్ మరణ వార్త విని ఆదివారం గద్దర్ అభిమానులు ప్రజా సంఘ నాయకులు దళిత సంఘలా నాయకులు వివిధ పార్టీల నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. గద్దర్ సమాజంలో చేసిన విప్లవ ఉద్యమాల వలన ఎందరో చైతన్యం పొంది సమాజానికి ఎంతో కషి చేశారని, గద్దర్ స్ఫూర్తి నేటి సమాజానికి స్ఫూర్తిదాయకమని పలువురు వక్తలు కొనియాడారు. అనంతరం ప్రజా సంఘ నాయకులు దళిత సంఘ నాయకులు వివిధ పార్టీ నాయకులు గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేశ్ మాదిగ.సమతా సైనిక్ దళ్ జిల్లా ఉపాధ్యక్షులు బుర్రి శివరాజ్, బిఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు వేమునూరి జక్కయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఐత తిరుపతి రెడ్డి , జనరల్ సెక్రెటరీ చేకూర్తి శంకరయ్య . దళిత సంఘాల నాయకులు నల్లబూగ ధర్మయ్య, ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ, మండల టౌన్ అధ్యక్షులు చింతకుంట్ల కుమార్, బీసీ సంఘాల నాయకులు కోలా అశోక్, యువ నాయకులు కొలువురి శ్రీకాంత్ ఇనుగాల యోహాన్, బెల్లంపల్లి ప్రవీణ్ కొలుగూరి, సుమన్ కన్నూరి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు

గద్దర్ మృతి తెలంగాణకు తీరని లోటు

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ప్రజా యుద్ధ నౌక, గాయకుడు, రచయిత గద్దర్ అకాల మరణం తెలంగాణ ఉద్యమానికి తీరని లోటని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్సీ) మండల అధ్యక్షుడు చింతల కుమార్ యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గద్దర్ తన పాటలతో ఎన్నో ప్రజా ఉద్యమాలకు ఊపిరి ఊది, సమాజాన్ని తనదైన శైలిలో ఎడ్యుకేట్ చేసిన కమ్యూనిస్ట్, అంబేద్కరిస్ట్ పెరు ప్రతిష్టలు పొందరన్నారు.ఆయన అకాలంగా గుండెపోటుతో మరణించడం బాధాకరమన్నారు.ఆయన సేవలను తెలంగాణ సమాజం ఎన్నడూ మరువదని,అయనకి శ్రద్ధాంజలి, కన్నీటి నివాళి, ఉద్యమ జోహార్లు. జై భీమ్, లాల్ సలాం. ఎన్ హెచ్ ఆర్సీ తరుపున ప్రకటిస్తున్నట్లుగా తెలిపారు.

గద్దర్ మృతి బాధాకరం...

నవతెలంగాణ-పలిమెల

గద్దర్ మృతి బాధాకరమని పలిమేల మండలం పంకెన గ్రామానికి చెందిన గద్దర్ అభిమాని పాగె సంతోష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తను గద్దర్ అభిమానిని అని తనకు గద్దర్ పాటలు అంటే ఎక్కువ ఇష్టమని అన్నారు. తను పాఠశాలలో చదువుకునే రోజుల్లో గద్దర్ గారు వస్తున్నారు, సభ ఉన్నది అంటే తప్పకుండ హాజరయ్యే వాడినని తెలపారు. ఇంజనీరింగ్ చదువుతున్న రోజుల్లో కూడా గద్దర్ హన్మకొండకు వచ్చినప్పుడు గద్దర్‌ను కలిశానని, గద్దర్ విప్లవ స్ఫూర్తి, ఉద్యమ లక్షణాలు, ప్రజలను ఆకర్షించే పాటలు అద్భుతమని కొనియాడారు. గద్దర్ ఆశయాలు అందరూ కొనసాగించాలన్నారు.